DATE: 24-08-2022

RNI NO : TELTEL/2021/81092

బుధవారం

24 ఆగస్టు, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3

సంచిక(Issue) : 125

పేజీలు - 08

వెల: రూ 5/-

prajamantalu.com



రాష్ట్రపతి ముర్ముతో సోనియా భేటీ
ఎఐసిసి కార్యాలయంలో జోడో యాత్రపై చర్చ

5లో



మొదటి వారంలో ఉచిత చేపపిల్లలు పంపిణీ
రూ. 88.53కోట్లతో 68కోట్ల చేప పిల్లలు

5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



## ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్

- వివాదాస్పద వీడియోపై ఎంఐఎం ఆరోపణలు
- భారీ బందోబస్తు మధ్య పోలీసుల తరలింపు
- ఎమ్మెల్యే రాజాసింగ్‌కు 14 రోజుల రిమాండ్
- బెయిల్ పిటిషన్ తిరస్కరించిన నాంపల్లి కోర్టు
- నాంపల్లి కోర్టు వద్ద ఉద్రిక్తత ..

హైదరాబాద్,ఆగస్ట్23: బీజేపీ నేత, గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్ అయ్యారు. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పక్కా వ్యూహంతో రాజాసింగ్ ను అరెస్టు చేసేందుకు షాహినాయత్ గంజ్ పోలీసులు ఆయన ఇంటి వద్దకు భారీగా చేరుకున్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు మిగతా 2లో..

### రాజాసింగ్‌కు బెయిల్ మంజూరు చేసిన కోర్టు

హైదరాబాద్,ఆగస్ట్23: రాజాసింగ్‌కు బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి కోర్టు%ెూ% మొదట రాజాసింగ్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు.. ఆ తర్వాత రాజాసింగ్ రిమాండ్‌ను

మిగతా 2లో..

### ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ షాక్

పార్టీ నుంచి బహిష్కరిస్తూ నోటీస్

పదిరోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశాలు



హైదరాబాద్,అగస్టు23: బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. బీజేపీ హైకమాండ్ రాజాసింగ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేసింది. పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో..సెప్టెంబర్ 2లోగా వివరణ ఇవ్వాలని రాజాసింగ్‌ను పార్టీ ఆదేశించింది. అంతేగాక బీజేఎల్పీ పోస్ట్ నుంచి రాజాసింగ్‌ను అధిష్టానం తప్పించింది. సోషల్ మీడియాలో రాజాసింగ్ పోస్టు చేసిన ఒక వీడియో వివాదాస్పదమై వైరల్

మిగతా 2లో..

# బండి అరెస్ట్



## జనగామ జిల్లాలో బండి సంజయ్ అరెస్ట్

### బీజేపీ కార్యకర్తలపై కేసులకు నిరసనగా ధర్మదీక్ష

### దీక్షను భగ్నం చేసిన పోలీసులు.. అరెస్ట్ చేసి తరలింపు

### పోలీసులను అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు.. ఉద్రిక్తత

### కరీంనగర్ వైపు తరలించి ఇంట్లో వదిలేసిన పోలీసులు

- జనగామలో కొనసాగిన ఉద్రిక్తత
- పరస్పర విమర్శలతో టీఆర్ఎస్, బీజేపీల ప్రదర్శనలు
- బీజేపీ ఫ్లెక్సీలు తగులబెట్టిన టీఆర్ఎస్
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌పైసీబీఐ, దర్యాప్తు
- విచారణలో అన్ని విషయాలు వెలుగు చూస్తాయి
- కవితకు సంబంధం ఉందని పునరుద్ఘాటించిన బీజేపీ ఎంపీలు
- భయం లేకుంటే బండిని ఎందుకు అరెస్ట్ చేస్తారని ప్రశ్న

జనగామ, ఆగస్ట్23: పాదయాత్రలో ఉన్న బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ను జనగామ జిల్లాలో పోలీసులు అరెస్ట్ చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ లిక్కర్ కుంభోణంలో తెరాస ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉందని ఆరోపిస్తూ భాజపా నేతలు ఆమె ఇంటి వద్ద సోమవారం నిరసనకు దిగారు. దీంతో పలువురు భాజపా కార్యకర్తలను అరెస్ట్ చేస్తూ వివిధ సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు. దీనికి నిరసనగా జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామ్నూర్‌లో పాదయాత్ర శిబిరం వద్ద బండి సంజయ్ తలపెట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. సంజయ్‌ను అరెస్టు చేయడాన్ని భాజపా కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించారు. ఆయన చుట్టూ భద్రతా వలయంగా ఉండటంతో పాటు పోలీసుల వాహనాన్ని అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో పాదయాత్ర శిబిరం వద్దకు వందలాది మంది పోలీసులు చేరుకున్నారు.అనంతరం భాజపా కార్యకర్తల తీవ్ర ప్రతిఘటనల మధ్య సంజయ్‌ను పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించారు. మార్గంమధ్యలో పోలీసు వాహానాలను కార్యకర్తలు ఎక్కడికక్కడ మిగతా 2లో..

### లిక్కర్ స్కామ్ దృష్టి మరల్చే

# కుట్ర

- అందుకే అకారణంగా తన అరెస్ట్
- మునుగోడు ఓటమి భయంలో కేసీఆర్
- అరెస్ట్, గృహనిర్బంధాలకు కారణాలు చెప్పాలి
- మీడియాతో బండి సంజయ్
- ప్రజాసంగ్రామ యాత్ర కొనసాగిస్తా
- 27న భద్రకాళి వద్ద ముగింపు సభ
- కేంద్ర బలగాలను పంపాలన్న బండి సంజయ్
- రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదంటూ కేంద్రానికి లేఖ
- తెలంగాణలో నయా నిజాం పాలన
- బండి పాదయాత్రతో కెసిఆర్‌లో వణుకు
- అకారణంగా అరెస్ట్ చేయడం దారుణమన్న కిషన్ రెడ్డి
- తెలంగాన పరిణామాలపై నడ్డా ఆందోళన
- కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి బండి అరెస్ట్‌పై ఆరా

కరీంనగర్,అగస్టు23: లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సీఎం కేసీఆర్ ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకున్నారని బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. కూతురుకో న్యాయం...? ఇతరులకో న్యాయమా..? అని నిలదీశారు. టీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసిన పాదయాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి టీఆర్ఎస్ కు భయం పట్టుకుందని.. అందుకే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. బండిని అరెస్ట్ మిగతా 5లో..

### ఒక్క మునుగోడు కోసం ఇంతగా అలజడా

ప్రవక్తకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు దారుణం

తెలంగాణ ప్రశాంతతను దెబ్బతీసే కుట్ర : ఒవైసీ



హైదరాబాద్,అగస్టు23: ఎనిమిదేళ్లుగా తెలంగాణ ప్రశాంతంగా ఉందని, అయితే శాంతి భద్రతలను విఘాతం కలిగించాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..బీజేపీ అధిష్టానం

మిగతా 2లో..

### బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థి


# ఆత్మహత్య

- విద్యార్థుల ఆందోళనతో పరిస్థితి ఉద్రిక్తం
- బాసర విద్యార్థి మృతికి నిరసన
- నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు



నిర్మల్,అగస్టు23: బాసర ట్రిపుల్ ఐటీలో విషాదం నెలకొంది. ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ గదిలో విద్యార్థి సురేష్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సూసైడ్‌కు గల కారణాలు తెలియరాలేదు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న సురేష్ స్వస్థలం నిజామాబాద్ జిల్లా. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే విద్యార్థి మిగతా 2లో..

## ప్రజానాడి




### ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో

# కవిత చర్యలు

- 33 జిల్లాల కోర్టుల్లో పిటిషన్ దాఖలు
- ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటన
- కవిత ఇంటి ముట్టడికి యత్నం
- బీజేపీ కార్యకర్తలపై పలు సెక్షన్ల కింద కేసు

హైదరాబాద్,అగస్టు23: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు వేడి తెలంగాణలో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో తనపై బీజేపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేశారని ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాజాగా కవిత.. బీజేపీ నేతలపై పరువునష్టం దావా వేశారు. తెలంగాణలోని 33 జిల్లా

మిగతా 2లో..

### మా జోలికి వస్తే

# ఖబర్దార్

### మా సైన్యం తలచుకుంటే మీరు మటాష్

- కవితకు సంఘీభావంగా టీఆర్ఎస్ నేతల పరామర్శ
- ఘాటుగా హెచ్చరించిన మంత్రులు తలసాని, సత్యవతి
- కవిత జోలికి వస్తే బీజేపీ బతుకులు ఆగం
- టీఆర్ఎస్ దాడులకు పాల్పడితే బీజేపీ తట్టుకుంటుందా
- తీరు మారకుంటే బీజేపీ నేతల ఇళ్లపైనా దాడులు చేస్తాం
- టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బాల్క సుమన్, బాజిరెడ్డిల హెచ్చరిక



హైదరాబాద్,అగస్టు23: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎమ్మెల్సీ కవితపై ఆరోపణల నేపథ్యంలో బీజేపీ నేతల నిరసనలు,ఆందోళనలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో దీక్షకు దిగిన తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్‌ను పోలీసులు జనగామలో అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతల ఆరోపణలు, ఆందోళనలపై మిగతా 5లో..

## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ షాక్

మొదటిపేజీ తరువాయి..

కావడంతో దుమారం చెలరేగింది. దీంతో ఒక వర్గం సోమవారం రాత్రి నుంచి ఆందోళనకు దిగింది. అనంతరం ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పలు స్టేషన్లకు వరుస ఫిర్యాదులు అందిన విషయం తెలిసిందే. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన చేసిన వ్యాఖ్యలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పార్టీ క్రమశిక్షణ సంఘం భావించింది. ఈ మేరకు రాజాసింగ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి సంబంధించిన బాధ్యతల నుంచి రాజాసింగ్‌ను తక్షణమే తప్పిస్తున్నట్లు ప్రకటించింది.
పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో 10 రోజుల్లో సమాధానం చెప్పాలని షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు పేర్కొంది. వచ్చే నెల 2వ తేదీలోగా వివరణ ఇవ్వాలని కోరింది.

## ఒక్క మునుగోడు కోసం ఇంతగా అలజడా

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలతోనే అలజడి సృష్టిస్తున్నారు. లౌకికవాదాన్ని వ్యతిరేకించడమే బీజేపీ విధానం. ఉప ఎన్నికల కోసం తెలంగాణను తగలబెడతారా?. ఇస్లామ్‌కు, మహ్మద్ ప్రవక్తకు వ్యతిరేకంగా మాట్లాడటం బీజేపీకి పాలసీగా మారిపోయిందన్నారు. రాజాసింగ్ విచారణను పోలీసులు రికార్డు చేయాలని డిమాండ్ చేశారు. మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టవద్దని, దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఓవైసీ డిమాండ్ చేశారు. ముస్లింలను విమర్శిస్తూ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో విడుదల చేశారు. రాజాసింగ్ చర్యను ఖండించిన అసదుద్దీన్ ఓవైసీ బీజేపీపై విరుచుకుపడ్డారు. ముస్లింలను విమర్శించడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. ఎర్రకోటపై నిల్చుని పెద్ద ప్రసంగం ఇచ్చిన మోడీ... చిత్తశుద్ధి ఉంటే ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించాలని బీజేపీ నాయకులు చూస్తున్నారన్నారని ఆరోపించారు. హైదరాబాద్ అభివృద్ధిని బీజేపీ అడ్డుకోవాలని చూస్తోందన్న ఓవైసీ... ఒక్క ఉప ఎన్నిక కోసం ఇంతగా దిగజారుతారా అని ప్రశ్నించారు.వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ ను వెంటనే అరెస్టు చేసిన రాష్ట్ర సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు.

### బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థి
## ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

ఆత్మహత్యతో తోటి విద్యార్థులు ఆందోళనకు దిగడంతో ట్రిపుల్ ఐటీ లో ఉద్రిక్తత నెలకొంది. పలు వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు తోటి విద్యార్థులు. విద్యార్థి మృత దేహాన్ని పోలీసులు భైంసా ఆస్పత్రికి తరలించారు.విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా అధికారులు పట్టించుకోలేదని తోటి విద్యార్థులు చెబుతున్నారు. సురేష్ చనిపోయి గంటసేపు అయినా అంబులెన్స్ కోసం ఎవ్వరూ ఫోన్ చేయలేదని.. ఆస్పత్రికి తరలించేందుకు ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి మృతికి నిరసనగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఓయూ జాక్ నేత సురేశ్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు జాక్ నేతలు ప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖ నిర్లక్ష్యం వల్లే బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ హత్యే అన్న ఆయన... తమ సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థులు ఎన్నిసార్లు ఉద్యమాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

చేశారంటూ ఆయనపై భవానీనగర్, డబీర్‌పురా, రెయిన్ బజార్ పీఎస్‌లలో ఫిర్యాదులు చేయడంతో రాజాసింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సోషల్ మీడియాలో రాజాసింగ్ పెట్టిన వీడియోపై ఎంఐఎం శ్రేణులు ఆందోళనలు చేపట్టాయి. వారి మనోభావాలు దెబ్బతీశారంటూ పోలీసుస్టేషన్ల ఎదుట నిరసనలు చేశాయి. రాజాసింగ్ పై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టు అవడం హాట్ టాపిక్ గా



మారింది. గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు.. పాతబస్తీలో హై టెన్షన్ క్రియేట్ చేశాయి. కించపరిచే విధంగా రాజాసింగ్.. యూ ట్యూబ్‌లో వీడియోను విడుదల చేయడం మజ్లిస్ నేతలను ఆగ్రహానికి గురి చేసింది. ఈ క్రమంలో రాజాసింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ మజ్లిస్ నేతలు పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. మరోవైపు.. రాజాసింగ్ వీడియోపై ఆందోళనలు కొనసాగుతున్న క్రమంలో ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. రాజాసింగ్.. ముస్లింల మనోభావాలు కించపరిచారంటూ మజ్లిస్ నేతలు ఆందోళనలకు దిగారు. మంగళవారం ఉదయం ఎంఐఎం ఎమ్మెల్యే బలాల.. సీపీ కార్యాలయానికి వెళ్లారు. రాజాసింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇక, ఆందోళనలు పెరుగుతున్న క్రమంలో పోలీసులు.. యూ ట్యూబ్‌ను రాజాసింగ్ వీడియో తొలగించాలని కోరారు. పోలీసుల అభ్యర్థన మేరకు యూ ట్యూబ్ వివాదాస్పద వీడియోను తొలగించింది. ఇదంతా జరుగుతున్న క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ.. మునావర్‌కు కౌంటర్ వీడియోలు చేస్తానని ముందే చెప్పాను. కౌంటర్ వీడియోను యూ ట్యూబ్‌లో తొలగించారు. రెండో భాగం వీడియో త్వరలో అప్‌లోడ్ చేస్తాను. యాక్షన్‌కు రియాక్షన్ కచ్చితంగా ఉంటుంది. నాపై ఎలాంటి చర్యలకు దిగినా నేను సిద్ధం. ధర్మం కోసం నేను చావడానికైనా రెడీగా ఉన్నాను. ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్టు చేసిన పోలీసులు బొల్లారం పోలీస్ స్టేషన్ నుంచి నాంపల్లి కోర్టుకు తరలించారు. మంగళ్‌హాట్ పీఎస్‌లో రాజాసింగ్‌పై మరో కేసు నమోదైంది. 153(ఏ), 295-(ఏ), 504, 505 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. భారీ బందోబస్తు మధ్య బొల్లారం పోలీసు స్టేషన్ నుంచి నాంపల్లి కోర్టుకు తరలించారు. నాంపల్లి కోర్టు పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓ వర్గం వారి ఆందోళనలు, ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రాజాసింగ్ అప్ లోడ్ చేసిన ఓ వీడియో వివాదాస్పదం కావడంతో ఓ వర్గం వారు సిటీ పోలీసు కమిషనర్ కార్యాలయంతోపాటు భవానీ నగర్, డబీర్ పురా, రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ల ముందు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. అంతేకాదు ఫిర్యాదులు కూడా చేయడంతో పోలీసులు స్పందించారు. కేసు నమోదు చేసి రాజాసింగ్ ఇంటికెళ్లి అరెస్టు చేసి బొల్లారం పోలీసు స్టేషన్ కు తరలించారు. సాయంత్రం 4 గంటల తర్వాత నాంపల్లి కోర్టుకు తీసుకొచ్చారు.వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్టయిన ఎమ్మెల్యే రాజాసింగ్ నాంపల్లి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రాజాసింగ్ తరపు న్యాయవాది బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తిరస్కరించింది. కోర్టు ఆదేశాల మేరకు రాజాసింగ్‌ను చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. ఈ క్రమంలో చంచల్‌గూడ జైలు దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కాగా హైదరాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోద య్యాయి. మంగళవారం ఒక్కరోజే ఈ బీజేపీ ఎమ్మెల్యేపై 12 కేసులు నమోదవడం గమనార్హం. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యేను నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. ఆయన బెయిల్ పిటిషన్‌పై వాదనలు కొనసాగాయి. రాజాసింగ్‌ను నాంపల్లికి తరలించిన సమయంలో నాంపల్లి కోర్టు వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాజాసింగ్ అరెస్టుకు నిరసనగా బీజేపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా కోర్టు వద్దకు చేరుకున్నారు. ఆయనకు మద్దతుగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. మరోవైపు కోర్టు బయట ఎంఐఎం పార్టీ అనుచరులు కూడా ఆందోళన చేపట్టారు. రాజాసింగ్‌కు వ్యతిరేకంగా నినాదాఉ ఇచ్చారు. రాజాసింగ్‌కు అనుకూల, వ్యతిరేక వర్గాలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ.. కోర్టు ఆవరణలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు. ఇదిలా ఉండగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై బీజేపీ సస్పెన్షన్ వేటు వేసింది. పార్టీలోని అన్ని బాధ్యతల నుంచి రాజాసింగ్‌ను తొలగిస్తున్నట్లు మంగళ వారం ప్రకటించింది. ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్‌పై హైదరాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యేను నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. మంగళవారం ఒక్కరోజే ఈ బీజేపీ ఎమ్మెల్యేపై 12 కేసులు నమోదవడం గమనార్హం. ధర్మాన్ని కాపాడటమే తనకు ముఖ్యమన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రకంపనలు పుట్టిస్తాయని రాజాసింగ్ ముందే చెప్పారు.

## రాజాసింగ్‌కు బెయిల్ మంజూరు చేసిన కోర్టు

మొదటిపేజీ తరువాయి..

కోర్టు రిజెక్ట్ చేసింది. 41 సీఆర్‌పీసీ కండిషన్ పోలీసులు పాటించలేదని వాదించారు రాజాసింగ్ తరపు న్యాయవాది.. రాజాసింగ్ లాయర్లు, ప్రభుత్వ లాయర్ల మధ్య బెయిల్ పిటిషన్‌పై దాదాపు 45 నిమిషాలపాటు వాదనలు కొనసాగాయి.. అయితే, రాజాసింగ్ తరపు లాయర్ల వాదనలతో ఏకీభవించిన కోర్టు.. పోలీసులు రిమాండ్ చేసిన విధానం సరిగా లేదని అభిప్రాయపడింది.. దీంతో రాజా సింగ్ రిమాండ్ ను తిరస్కరించింది.. ఆయకు బెయిల్ మంజూరు చేస్తూ.. వెంటనే రాజా సింగ్ ను విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది.. అయితే, రాజాసింగ్‌కు బెయిల్ ఇస్తే అల్లర్లు పెరుగుతాయని ప్రభుత్వ తరపు లాయర్లు కోర్టులో వాదనలు వినిపించారు.. కానీ, రాజాసింగ్ ప్రజాప్రతినిధి అని, ఆయనకు 41 సీఆర్‌పీసీ సెక్షన్ల కింద నోటీసులు ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు ఆయన తరఫు లాయర్. ఇరుపక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు.. రాజాసింగ్‌కు బెయిల్ మంజూరు చేసింది.. మరోవైపు రాజాసింగ్ విచారణ సందర్భంగా నాంపల్లి కోర్టు వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.. రాజాసింగ్ అనుకూల, వ్యతిరేక వర్గాలు.. కోర్టు ఎదుట ఆందోళన చేపట్టాయి.. కొందరు అనుకూలంగా నినాదాలు చేస్తే.. మరికొందరు వ్యతిరేకంగా నినదించారు.. దీంతో, ఇరు వర్గాలను చెదరగొట్టారు పోలీసులు.. ఇక, చంచల్ గూడ జైలు వద్ద ఉద్రిక్తత నెలకొంది.. జైలు వైపుకు దూసుకొచ్చారు రాజాసింగ్ వ్యతిరేక వర్గీయులు%ొా % రాజా సింగ్ దిష్టిబొమ్మతో ఆయనకు వ్యతిరేకంగ నినాదాలు చేశారు..

# బండి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారిని బలవంతంగా పక్కకు తొలగించారు. ఈ క్రమంలో పలువురు భాజపా కార్యకర్తలకు గాయాలయ్యాయి. బండి సంజయ్‌ను పోలీసులు కరీంనగర్ వైపు తీసుకెళ్లారు. ఆయనను కరీంనరగ్ ఇంట్లో వదిలేసినట్లు తెలుస్తోంది. కార్యకర్తల అరెస్ట్‌కు నిరసనగా ఆయన ధర్మదీక్ష చేపట్టడానికి సిద్ధమవగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను అరెస్ట్ చేస్తుండగా కార్యకర్తలు అడ్డుకునేందుకు యత్నించ దంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా పోలీసులకు బీజేపీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది.
ఈ తోపులాటలో పలువురు బీజేపీ కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. కాగా బీజేపీ కార్యకర్తల అరెస్ట్ పై దుమారం కొనసాగుతోంది. కవిత ఇంటి ముట్టడికి వెళ్లిన బీజేపీ కార్యకర్తలపై హత్యాయత్నం కేసు పెడుతారా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫైర్ అయ్యారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపితే హత్యాయత్నం కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశంపై బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్ సహా కేంద్ర పెద్దలు బండి సంజయ్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రలో టెన్షన్ నెలకొంది. ఆయనపై దాడులు జరిగే అవకాశం ఉందన్న వార్తలతో పోలీసులు అలర్ట్ అయ్యారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం పామ్నూరు పాదయాత్ర శిబిరం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే పోలీసుల భద్రతను బండి సంజయ్ తిరస్కరించారు. తన భద్రతను కార్యకర్తలే చూసుకుంటారని ఆయన చెప్పారు. కార్యకర్తలకు ఏదైనా జరిగితే అంతు చూస్తామని హెచ్చరిం చారు. లిక్కర్ స్కాంలో కవిత పేరు రావడంతో.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలంటూ సోమవారం బీజేవైఎం నేతలు కవిత ఇంటిదగ్గర ఆందోళన చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు బలవంతంగా కార్యకర్తలను అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దీనికి నిరసనగా బండి సంజయ్ దీక్షకు దిగగా పోలీసులు అరెస్ట్ చేశారు. బీజేపీ కార్యకర్తలపై తెలంగాణ ప్రభుత్వం-పోలీసుల దాడి నేపథ్యంతో ఆయన దీక్షకు ఉపక్రమించగా.. దీక్షను భగ్నం చేసిన పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేశారు. ఇక పోలీసుల వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకునే యత్నం చేసారు. కార్యకర్తలకు ఏదైనా జరిగితే సర్కార్ అంతు చూస్తామని హెచ్చరించిన బండి సంజయ్.. పాదయాత్ర శిబిరం వద్ద కేసీఆర్ కుటుంబ దమన నీతిపై ధర్మదీక్షకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బండి సంజయ్ పాదయాత్ర శిబిరం వద్ద ముందుగానే మోహరించిన పోలీసులు.. ఆయన భద్రతా కారణాల దృష్ట్యా అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. బండి సంజయ్‌ను అరెస్ట్ చేసి తరలించినా జనగామలో ఇంకా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. బండి సంజయ్ కు వ్యతిరేకంగా టీఆర్ఎస్ నాయకలు నిరసన చేపట్టారు. బండి సంజయ్ గో బ్యాక్ అంటూ ప్లెక్సీలు పట్టుకుని నినాదాలు చేసారు. నల్ల జెండాలు పట్టుకుని బైఠాయించారు. బీజేపీ ఏర్పాటు చేసిన ప్లెక్సీలను నేతలు చింపివేశారు. అలాగే వాటిని కుప్పగా పోసి తగులబెట్టారు. టీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును బీజేపీ నేతలు ఎండగడుతున్నారు. దీంతో పరస్పరం విమర్శలు నినాదాలతో హోరెత్తించారు. ఇరు వర్గాల పోటీపోటీ ప్రదర్శనలతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. మరిన్ని బలగాలను



మొహరించారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ కు సంబంధించిన పోలీసులు పామునూరు చేరుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు ఇక్కడకు రాకుండా అడ్డుకున్నారు. బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ పాదయాత్ర కొనసాగుతోంది. 20వ రోజు పామునూరు నుంచి ప్రారంభించారు. బీజేవైఎం నేతల అరెస్టును నిరసిస్తూ.. మౌన దీక్ష చేయాలని ప్రయత్నించిన బండి సంజయ్ ను అరెస్టు చేయడంతో ఒక్కసారిగా పరిణామాలు వేడెక్కాయి. ఆయన్ను అరెస్టు చేయడంపై నేతల్లు ÷ర్ అయ్యారు. అసలు అరెస్టు ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. శాంతియుతంగా చేపట్టే దీక్షను భగ్నం చేయడం కరెక్టు కాదన్నారు.
శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును టీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాస్తోందని బీజేపీ నేతలు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. లిక్కర్ స్కామ్‌లో కేసీఆర్ కుటుంబం పాత్రను తేల్చేంతవరకు తాము నిరసనలు కొనసాగిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. బండి సంజయ్, రాజాసింగ్‌ల అరెస్టులను ఈ పార్టీ ఎమ్మెల్యేలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్ ఖండించారు. కేసులు, అరెస్టులతో భాజపాను అడ్డుకోలేరని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన చేస్తుంటే.. కేసులు పెడతారా అని రఘునందన్ ప్రశ్నించారు. మూడుసార్లు నోటీసులు మార్చి కేసు నమోదు చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కును పోలీసులు కాలరాస్తున్నారని మండిపడ్డారు. తమ కార్యకర్తలపై తెరాస నేతల దాడి ఘటనపై ఫిర్యాదు చేశామని.. ఇప్పటి వరకు ఎలాంటి ఎఫ్?ఐఆర్ నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ పీఎస్‌లో ఉన్న 29 మంది కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని రఘునందన్, ఈటల డిమాండ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీఎం కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఢిల్లీ బీజేపీ ఎంపీలు సుధాంశు త్రివేది, పర్వేశ్ వర్మ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ప్రమేయం ఉన్నవారి గురించి తాము చేసిన ఆరోపణలు విని.. ఎమ్మెల్సీ కవిత ఎందుకంత భయపడిపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. భయపడకపోతే బండి సంజయ్ ను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై ఆధారాలు ఉన్నాయా ? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఎంపీ పర్వేశ్ బదులిస్తూ.. కవితను ఉద్దేశించి నేను చేసిన ఆరోపణలపై సీబీఐ ఎంక్వయిరీ చేస్తుంది. ఎంక్వయిరీ చేసిన తర్వాత ఇందులో ఎవరెవరున్నారు అనే నిజానిజాలు బయటికి వస్తాయని వ్యాఖ్యానించారు. వారికి భయం లేకుంటే బండి సంజయ్‌ను ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు.
ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రభుత్వంలో ఉన్నా.. అవినీతి చేయడం వాళ్లకు కొత్తేమీ కాదు. సీబీఐ, ఈడీలను ప్రయోగిస్తున్నారన్న కవిత , ప్రతిపక్షాల వ్యాఖ్యలు కూడా కొత్తేం కాదు. ఢిల్లీ కామన్ వెల్త్ గేమ్స్ కుంభకోణం, బొగ్గు కుంభకోణంలో ఇప్పుడున్న ప్రతిపక్ష నాయకులు లేరా? అని ఎంపీలు సుధాంశు , పర్వేశ్ కామెంట్స్ చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన మాగుంట అగ్రోఫామ్స్ కంపెనీకి కూడా ఢిల్లీ లిక్కర్ బిడ్డింగ్ లో టెండర్ దక్కిందనే విషయాన్ని ఎంపీ సుధాంశు ఈసందర్భంగా గుర్తుచేశారు. హోల్ సేల్ మద్యం వ్యాపారులకు ఇచ్చే కమిషన్ ను 2 శాతం నుంచి 12 శాతానికి ఎందుకు పెంచారో చెప్పాలని కేజ్రీవాల్ సర్కారును ప్రశ్నించారు. కర్నాటకలో హోల్ సేల్ లిక్కర్ వ్యాపారం కేవలం రాష్ట్ర ప్రభుత్వ సంస్థ మాత్రమే చేస్తోంది. దానివల్ల రాష్ట్ర సర్కారు మంచి ఆదాయం లభిస్తోంది. ఇదే తరహా విధానాన్ని ఢిల్లీలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని మూడు రిటైల్ జోన్ల లిక్కర్ డిస్ట్రిబ్యూషన్ బాధ్యతలను ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా ఒకే కంపెనీకి కట్టబెట్టారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంతో సంబంధాలున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు సీనియర్ అధికారులను కేంద్రం సస్పెండ్ చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారులు ఎ.గోపీకృష్ణ, ఆనంద్ కుమార్ తివారీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఢిల్లీ ఎక్సైజ్ కమిషనర్ గా గోపీకృష్ణ, డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ గా ఆనంద్ కుమార్ పనిచేశారు. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ ఐఆర్ లో ఇద్దరు అధికారుల పేర్లు ఉన్నాయి. దీంతో వారిని విధుల నుంచి తప్పించినట్లు తెలిపారు అధికారులు.
ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ స్కాం వెనక తెలంగాణ సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని వెస్ట్ ఢిల్లీ బీజేపీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఇటీవల ఆరోపించారు. ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో ఢిల్లీ డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి మనీశ్ సిసోడియాతో కేసీఆర్ కుటుంబసభ్యులు భేటీ అయ్యారని, అక్కడే వారికి డీల్ కుదిరిందని తెలిపారు. ఢిల్లీ ఒబెరాయ్ హోటల్లో ఆరు నెలల పాటు సూట్ రూం బుక్ అయి ఉందని ఆయన తెలిపారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, సిసోడియా, ఎక్సైజ్ కమిషనర్, లిక్కర్ మాఫియాకు చెందిన వ్యక్తులు, ఎక్సైజ్ అధికారులు హోటల్ రూంలో భేటీ అయి డీల్ గురించి చర్చలు జరిపారని ఆరోపించారు. 'తెలంగాణలో లిక్కర్ మాఫియాకు చెందిన ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన ప్రైవేటు విమానంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు ఢిల్లీ వచ్చేవారు. ఒబెరాయ్ హోటల్లో సూట్ రూం బుక్ చేసింది కూడా ఈ లిక్కర్ మాఫియా వ్యక్తే. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో కలిసి ఆయనే ఈ పాలసీని రూపొందించారు. పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్లో ఇదే లిక్కర్ పాలసీ అమలవుతోందని వర్మ ఇటీవల చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, ఢిల్లీ ఎల్1 లైసెన్స్ హోల్డర్లు, తమ వ్యక్తులను ఢిల్లీలో ఏర్పాటు చేసుకున్నారని పర్వేశ్ వర్మ ఆరోపించారు. డీల్‌లో ఫస్ట్ ఇన్ స్టాల్మెంట్ కింద సిసోడియాకు రూ. 150 కోట్లు ఇచ్చారని, తెలంగాణ నుంచి వచ్చిన వారే ఈ సొమ్మును ముట్టజెప్పారని తెలిపారు. 'ఎల్1 కమిషన్ ముందుగా మేము తీసుకుంటాం. లాభాలూ తీసుకుంటాం. ఆ తర్వాతే మీరు తీసుకోవాలి' అని సిసోడియా డీల్ కుదుర్చుకున్నట్టు ఆయన చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో భేటీ అయ్యారా? లేదా? ఒబెరాయ్ హోటల్ లో వారిని కలిశారా లేదా? అనే ప్రశ్నలకు సిసోడియా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సిసోడియా కోర్టు ముందు నిజాలు ఒప్పుకుని, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

### బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థి
## ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

ఆత్మహత్యతో తోటి విద్యార్థులు ఆందోళనకు దిగడంతో ట్రిపుల్ ఐటీ లో ఉద్రిక్తత నెలకొంది. పలు వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు తోటి విద్యార్థులు. విద్యార్థి మృత దేహాన్ని పోలీసులు భైంసా ఆస్పత్రికి తరలించారు.విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా అధికారులు పట్టించుకోలేదని తోటి విద్యార్థులు చెబుతున్నారు. సురేష్ చనిపోయి గంటసేపు అయినా అంబులెన్స్ కోసం ఎవ్వరూ ఫోన్ చేయలేదని.. ఆస్పత్రికి తరలించేందుకు ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి మృతికి నిరసనగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఓయూ జాక్ నేత సురేశ్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు జాక్ నేతలు ప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖ నిర్లక్ష్యం వల్లే బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ హత్యే అన్న ఆయన... తమ సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థులు ఎన్నిసార్లు ఉద్యమాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థి మృతికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ట్రిపుల్ ఐటీలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

### ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో
## కవిత చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కోర్టుల్లో పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేసిన 29 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు బంజారాహిల్స్ సీఐ నరేందర్ తెలిపారు. కాగా, వారిలో 26 మంది అరస్ట్ చేశామని, ముగ్గురు పరారీలో ఉన్నారని వెల్లడించారు. ఇక, నిందితులపై ఐపీసీలో 341, 147, 148, 353, 332, 509, రెడ్ విత్ 149 కింద కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో తనపై ఆరోపణలు చేసిన బీజేపీ నేతలపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పరువు నష్టం దావా వేశారు. ఢిల్లీ బీజేపీ ఎంపీ పర్వేశ్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మజుందర్ సిర్సా చేసిన ఆరోపణలపై కవిత సీరియస్ అయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు, తనకు ఏ విధమైన సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనిపై న్యాయ స్థానంలో తేల్చుకుంటానన్నారు. ఏ విచారణకైనా తాను సిద్ధమని, దర్యాప్తు సంస్థలకు సహకరిస్తా నని కవిత అన్నారు. అయితే సీఎం కేసీఆర్‌ను బీజేపీ టార్గెట్ చేసిందని, జాతీయ స్థాయిలో రాజకీయాల్లోకి వెళుతున్న నేపథ్యంలో ఫోకస్ పెట్టిందని ఆమె అన్నారు. కేసీఆర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ కొట్టాడానికి.. ఆయన కుమార్తనైన తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కవిత విమర్శించారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు సంబంధాలు ఉన్నాయని పేర్కొంటూ బీజేపీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు చేసిన తర్వాత తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.

## హైదరాబాద్‌లో 20వ ఎడిషన్ బయో ఆసియా సదస్సు

### వచ్చే ఏడాది ఫ్రిబవరి 24న ప్రారంభం

హైదరాబాద్,ఆగస్ట్23: ప్రపంచ స్థాయి సదస్సుకు హైదరాబాద్ మరోసారి ఆతిథ్యం ఇవ్వనుంది. వచ్చే ఏడాది ఫ్రిబవరి 24వ తేదీ నుంచి 3 రోజులపాటు బయో ఆసియా సదస్సు 20వ ఎడిషన్ జరగనుంది. 2022 సదస్సును తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించినప్పటికి కోవిడ్ కారణంగా వర్చువల్ విధానంలో ఈసదస్సును నిర్వహించారు. కోవిడ్ నుంచి కోలుకుని సాధారణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భౌతికంగా ఈసదస్సును నిర్వహించనున్నారు. ఈసదస్సుకు సంబంధించిన లోగోను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. 'అడ్వాన్సింగ్ ఫర్ వన్.. షేపింగ్ ది నెక్స్ట్ జనరేషన్ ఆఫ్ హ్యూమనైజ్డ్ హెల్త్ కేర్' ఇతివృత్తంతో ఈసదస్సు జరగనుంది. దాదాపు 70 దేశాలకు చెందిన ప్రముఖులతో సమా 37,500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.ఆసియా ఖండంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్, హెల్త్ టెక్ ఫోరం అయిన బయో ఆసియా సదస్సుకు ఈఏడాది కూడా తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనుంది. వివిధ దేశాల ప్రభుత్వాలకు చెందిన ప్రముఖులు, పరిశ్రమల అధిపతులు, పరిశోధకులు, వివిధ సంస్థల వ్యవస్థాపకులు, కంపెనీల ప్రతినిధులు ఈసదస్సులో పాల్గొంటారు. కోవిడ్ పరిస్థితుల నుంచి కోలుకుని ప్రపంచ వ్యాప్తంగా సాధారణ స్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రపంచ స్థాయి ప్రముఖుల సదస్సును హైదరాబాద్ లో ఏర్పాటుచేయనుండటం సంతోషంగా ఉందని లోగో విడుదల సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు. ఔషధ రంగంలో సమిష్టి అవకాశాలపై పరిశోధకులు, విద్యాసంస్థలు, పరిశ్రమలు ఆరోగ్య సంరక్షణ ప్రధాతలు, విధాన నిర్ణేతలు చర్చించే ప్రపంచస్థాయి సదస్సుగా బయో ఆసియా సదస్సు గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై దాడికి నిరసనగా కరీంనగర్ పట్టణం తెలంగాణచౌకులో ధర్నా నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్న నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, టిఆర్ఎస్ నాయకుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు టిఆర్ఎస్ కార్యకర్తలు.



జగిత్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి చంద్ర శేఖర్ అత్తమ్మ పప్పు రుక్మిణీ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను సిద్దిపేట వారి స్వగృహంలో పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్




కరీంనగర్ లోని హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మన గణపతి మట్టి గణపతి పోస్టర్ ను ప్రిన్సిపల్ డా. చందా శ్రీనివాస్ ఆవిష్కరించారని తెలిపిన సంస్థ అధ్యక్షుడు దన్నూరి సాగర్



ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో కలిసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్యేలు, నాయకులు. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడికి రావడం పట్ల ఎమ్మెల్సీ కవిత ఇంటికి వెళ్లి సంఘీభావం తెలిపిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** లిక్కర్ కుంభకోణంలో సీఎం కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో బీజేవైఎం, బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రాల్లో ధర్నా చేపట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. బిజెపి మండల అధ్యక్షులు నలువాల తిరుపతి మాట్లాడుతూ.... బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజ్యాంగ బద్ధంగా నిరసన తెలుపుతున్న నాయకులను, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా లాఠీ చార్జి చేసి అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, కవిత పై న్యాయ విచారణ చేపట్టాలని, ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



### వైభవంగా లోకమాత

# పోచమ్మతల్లి వార్షికోత్సవాలు

- 60 ఏళ్లుగా జగిత్యాల వాసులను కాపాడుతున్న తల్లి
- 1962లో అష్టగ్రహ కూటమిలో అనుగ్రహించిన అమ్మోరు
- భక్తుల పాలిట కొంగుబంగారం "గాజుల పోచమ్మ"

(ఎన్నం కిషన్ రెడ్డి)

**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** జన సంక్షరణే జగజ్జనని ధ్యేయంగా ఆదిపరాశక్తి అంశతో స్వయంభుగా వెలసిన లోకమాత పోచమ్మతల్లి 60వ వార్షికోత్సవాలు ఆగష్టు 24 వ తేదీ బుధవారం ప్రారంభమై, 27వ తేది శనివారం వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేందర్ తెలిపారు. కొలిచిన వారికి కొంగు బంగారమై, నిష్కల్మష మనసుతో ఆరాధించిన వారిని అక్కున చేర్చుకునే చల్లని తల్లిగా జగిత్యాల పట్టణవాసులచే గత 60 సంవత్సరాలుగా ఆరాధించబడుతున్న జగిత్యాల పట్టణంలోని పురాణీపేటలో వెలసిన లోకమాత పోచమ్మతల్లి వార్షికోత్సవాలలో పాల్గొనడానికి పట్టణ ప్రజలను భక్తి పూర్వకంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేందర్ తోపాటు కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నారు. ఈ అమ్మవారిని గాజుల పోచమ్మ గాను భక్తులు పిలుస్తుంటారు. భక్తులకు అండగా అమ్మవారు ఆపద్కాలంలో తన భక్తులను కాపాడే అమ్మగా వెలసిన గ్రామదేవత బ్రోచమ్మగా కీర్తించబడుతూ కాలక్రమంలో పోచమ్మగా నామ రూపాంతరం చెంది, జగిత్యాల వాసులచే నిత్య పూజలందుకుంటోంది. ప్రతిరోజూ పోచమ్మ తల్లి ని దర్శించుకొనే భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కులు, ముడుపులు చెల్లించుకొని, అమ్మవారి కరుణాకృపకు పాత్రులవుతున్నారు. మహిళలు శోభాయాత్రతో తరలి వచ్చి, అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటున్నారు. కోటి దేవుళ్లకు దీపం పెట్టినప్పటికిని పోచమ్మతల్లికి నైవేద్యం పెట్టడం మరువరు ఇక్కడి ప్రజలు. అమ్మవారికి నైవేధ్యాలు సమర్పించి, తమ కుటుంబాలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకుంటారు.

### ఆలయ స్థల పురాణం....

1961వ సంవత్సర కాలంలో గ్రామంగా వున్న జగిత్యాలలో కలరా వ్యాధి సోకి గ్రామస్తులందరు మృత్యువాత పడుతున్న విపత్కర సమయంలో గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన ఈ పోచమ్మ తల్లిని ఆరాధించి, శాంతి హెరీమం చేసి, 3 రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు చేయాలని సత్సంకల్పంతో అంగడిమఠం మునెయ్య అనే అర్చకులు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఆనాడు తగ్గుముఖం పట్టిన కలరా వ్యాధి 60 ఏళ్లు గడిచినా, ఈనాటి వరకు జగిత్యాలలో ఏ ఒక్కరికి కలరా సోకక పోవడం విశేషం. అంతేకాకుండా 1962 జనవరి 15వ తేదిన అష్టగ్రహ కూటమిచే మహా సంక్షోభం కలిగిన ఉపద్రవ సమయంలో ఈ పోచమ్మతల్లి అనుగ్రహంతోనే జగిత్యాల గ్రామస్తులు క్షేమంగా వున్నారనేది ఆనాటి నుండి నేటి వరకు భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రెండు దృష్ట్యాంతాలను దృష్టిలో వుంచుకొని ఆనాటి నుండి ప్రతి సంవత్సరం ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతోంది.

### ఉత్సవాల నిర్వహణ....

ప్రతి సంవత్సరం పొలాల అమావాస్యకు 3 రోజుల ముందు నుంచే ఈ పోచమ్మ తల్లి ఉత్సవాలను ప్రారంభిస్తారు. మొదటి రోజు నుండి నిరంతర భజన కార్యక్రమాలు, అమ్మవారి విశేషార్చనలు, భోగములు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ధూప దీప నైవేద్యాలతో అమ్మవారిని స్తుతిస్తారు. చివరి రోజున పొలాల అమావాస్య నాడు గోపాల కాలువలు



నిర్వహించి, చిన్ని కృష్ణుని వేషధారణలో ఉట్టిని కొట్టే కార్యక్రమాన్ని చేపడతారు. ఆ తదుపరి వచ్చే ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తారు. ప్రస్తుత 60 వ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభించి, శనివారం వరకు నిర్వహించనున్నారు. ఈ వార్షికోత్సవాల సందర్భముగా భక్తులు, దాతల సహాయ సహకారములతో ఆలయ కమిటీ వారు రేయింబవళ్లు కృషి చేసి, ఆలయాన్ని అత్యంత ఆకర్షణీయంగా, ఆధునాతనంగా ఆలయ కమిటీ తీర్చిదిద్దారు. వార్షికోత్సవాల్లో భాగంగా వివిధ భజన మండలిల వారిచే భజన కార్యక్రమాలు మహిళలచే లలితా సహస్రనామార్చనలు, గురువారం సద్గురు మహాదేవస్వామి, గుడిమెట్ల (అంగడి మఠం) భువనేశ్వర్, నంబి వేణుగోపాలాచార్య కౌశిక ఆధ్వర్యములో సామూహిక కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతోధికముగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**తరిగొప్పుల ఆగస్టు 23 (ప్రజామంటలు):** లిక్కర్ కుంభకోణంలో సీఎం కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో బీజేవైఎం, బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించినందుకు ప్రభుత్వం కక్ష పూరితంగా బిజెపి యువమోర్చా కార్యకర్తల మీద దాడి చేసి వారిని అక్రమంగా అరెస్టులు చేసి కేసులు నమోదు చేసినారని. మంగళవారం రోజు న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ను అరెస్టు చేసినందున, బిజెపి నాయకులను వారిపై పెట్టినటువంటి కేసులను వెంటనే ఉపసంహరించుకొని విడుదల చేయాలని నివసిస్తూ తరిగొప్పుల మండల కేంద్రంలో మండల అద్యక్షుడు అవతల శ్రీనివాస్ యాదవ్ అద్వంర్యలొ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పబ్బోజు రాం బ్రహ్మాచారి, ముఖ్కెర అశోక్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు పెద్దబోయిన రాజు యాదవ్, మండల సీనియర్ నాయకులు అర్జుల అంజిరెడ్డి, మండల అధ్యక్షులు మూడవాత్ రాజు నాయక్, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, గంధం ఎల్లయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ కలకుంట్ల రాజేందర్, బూతు ఉపాధ్యక్షులు సంబారి రవి, ప్రవీణ్,



తాటికొండ రాకేష్, బానోత్ ప్రవీణ్, జాటోత్ జంపన్న, శ్రీధర్, బొంపల్లి రాకేష్, గుండెకారి రాకేష్, భూక్య అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతం

**జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటర్ కళాశాలల బంద్ పిలుపులో భాగంగా ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం అయిందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వ నియంత్రణ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వత నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ ధన దాహంతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. తీవ్రమైన ఘటనలు మినహాయిస్తే విద్యాశాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర వీడి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను సీజ్ చేసి కఠినంగా వ్యవహరించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల అనుబంధంగా హాస్టల్ నిర్వహిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న కళాశాలలపై క్షేత్రస్థాయిలో



పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నితిన్, ఉమేష్, హర్షవర్ధన్, ప్రదీప్, అరుణ్ పాల్గొన్నారు.

తెరాస రాష్ట్ర నాయకులు, పెగడపల్లి సింగిల్ విండో ఛైర్మన్ వోరుగంటి రమణారావు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



## ముళ్ళ చెట్లతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

**చిల్పూర్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** పత్తెపురం నుండి స్టేషన్ఘన్పూర్



కు వెళ్లే రోడ్ల కు ఇరువ్కెపులా ముళ్ళ చెట్లతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు ప్రజలు నిత్యం ఘనపూర్ స్టేషన్ కు రాత్రింబవాళ్లు ప్రయాణం చేస్తుంటారు. మండల సిపిఎం పార్టీ కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ.... రిజర్వ్ మధ్యలో నుండి గార్లగడ్డ తండ, పత్తెపూర్, కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, దేశాయితండ గ్రామాలకు రహదారి దాదాపు రోడ్డు పోసీ 10 సంవత్సరాలు దాటింది. రోడ్డుకు ఇరువైపుల ముళ్ల తుమ్మచ్చేట్లు భారీగా పెరిగి రోడ్డు మూసుకుపోయే ప్రమాదం ఉన్నది. ఐదు గ్రామాల ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టి ముళ్ళ చెట్లను తొలగించాలని విజ్ఞప్తి.



పద్మనాయక వెలమ సంక్షేమ మండలి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు, వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సభ్యులు ఆనంద్ రావు, సునీల్ రావు, రాజేందర్ రావు, సురేందర్ రావు, కిరణ్ రావు, తదితరులు

## బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** లిక్కర్ కుంభకోణంలో సీఎం




కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో బీజేవైఎం, బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమనికి ముందస్తు అరెస్ట్ ఈ అరెస్టులను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ సింగ్ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు సిరికొండ రాజన్న వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ గోలి మల్లారెడ్డి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కొండ్ర రవితేజ బీజేవైఎం నాయకులు గజేందర్ తదితరులున్నారు.




టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన జనగామ నియోజకవర్గ బిఆర్ఓ మల్లేష్ యాదవ్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్. జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ మల్లేష్ యాదవ్ ను శాలువాతో సత్కరించిన టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల.

# రాజకీయ అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందే !

దేశంలో రాజకీయ నాయకుల సంపాదనలు,ఆస్తులపై వస్తున్న ఆరోపణలపై నిజాలు నిగ్గుతేల్చాలి. దోబూచులాడే చర్యలు సరికాదు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు నిజాయితీగా విచారణ చేసి నిజాలు దేశానికి తెలియచేయాలి. ఈ విషయంలో అధికార, విపక్ష అన్న తేడా లేకుండా ఉండాలి. బెంగాల్లో పార్థా ఛటర్జీ వ్యవహారంలో చర్యలు తీసుకోవడంతో పాటు భారీగగా నగదు,నగలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఢిల్లీ మంత్రి మనీష్ సిసోడియా విషయంలోనూ సిబిఐ కేసు నమోదు అయ్యింది. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపైనా లిక్కర్ స్కామ్ మరకలు పడ్డాయి. ఆమె అవినీతిపై ఇప్పటికే రకరకాల ఆరోపణలు ఉన్నాయి. టిఆర్ఎస అధికారంలోకి రాకముందు,వచ్చిన తరవాత ఇప్పుడున్న నేతలందరిపైనా విచారణలు చేయించాలి. రాజకీయ నాయకులు సంపాదనలపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా పుంఖాను పుంఖాలు గా వార్తలు వస్తున్నాయి. అందులో నిజమెంత అన్నది పక్కన పెడితో అందులో ఎంతోకొంత నిజం వుంటుంది. గతంలో చిదంబరం, శివసనేరనేత సంజయ్ రౌత్ తదితరులపై ఆరోపణలు రావడం,అరెస్టులు జరగడం చేశారు. కానీ ఖచ్చింతంగా వారి అవినీతి ఆస్తుపై నిగ్గు లేల్చలేదు. రాజకీయ నాయకుల అక్రమాస్తులు లక్షల కోట్లలోనే ఉంటుందని తెలుస్తోంది. ఇంతగా ఆస్తులెలా కూడబెట్టారన్నది తేలాల్సి ఉంది. ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే ఈ నిజాలు వెలికితీయాలి. అరెస్టులతో కాకుండా అసలు నిజాలతో కేసును పక్కాగా చేపట్టి, అవినీతి రాజకీయ నాయకులకు దడపుట్టేలా చేయాలి. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడకుండా సంపాదించడానికి లేదు. అయితే అక్రమంగా, చట్టవ్యతిరేకంగా సంపాదించిన దానికి లెక్కలు చెప్పాల్సిందే. నిజానికి ప్రజాప్రతినిధులుగా ఉంటూ వివిధ పదవుల్లో పనిచేసిన వారు అవినీతి మకిలి అంటకుండా చూసుకోవాల్సి ఉంది. చిదంబరంపై, ఆయనతనయుడిపై కేసులు పెట్టినా ఎటూ తేల్చలేదు. ప్రజాస్వామ్యంలో నేతలు అధికారం అడ్డం పెట్టుకుని మెక్కడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ప్రజల అమాయకత్వాన్ని అడ్డం పెట్టుకుని కక్కుర్తి పడతే ఎప్పటికో ఓ సారి ఊచలు లెక్కపెట్టక తప్పదని గుర్తించాలి. అవినీతితో కోట్లు సంపాదించిన వేలాదిమంది రాజకీయవేత్తలు ఉన్నారు. రాజకీయ సంకల్పం ఉంటే ఇలాంటి వారిని ఊచలు లెక్కపెట్టేలా చేస్తే ప్రజలు హర్షిస్తారు. సీబీఐ, ఈడీ ద్వారా ప్రభుత్వం వ్యక్తిగత కక్ష తీర్చుకుంటున్నదని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రభుత్వం పట్టపగలే ప్రజా స్వామ్యాన్ని, చట్టాన్ని ఎలా హత్య చేసిందో దేశమంతా గమనించిందని నోరు పారేసుకుంటోంది. దక్కన్ హెరాల్డ్ కేసులో సోనియా ,రాహుల్ ఇద్దరూ విచారణను ఎదుర్కొన్నారు. అధికారంలో ఉన్నవారు సీబీఐ, ఈడీ ద్వారా వ్యక్తిగత కక్ష తీర్చుకుంటున్నారన్న ఆరోపణలు కాంగ్రెస హయాం నుంచి ఉన్నాయి. కాంగ్రెస్ అతిరథమహారథులంతా తమ వాదనాపటిమను అద్భుతంగా ప్రదర్శించినప్పటికీ న్యాయస్థానాల్లో విచారణను ఎదుర్కోక తప్పడం లేదు. జరుగుతున్నదంతా వేధింపేనని వాదిస్తున్నప్పుడు నేరుగా తమ ఆస్తులను వెల్లడించి వుంటే గౌరవం అయినా దక్కేది. గతంలో అరెస్టయిన చిదంబరం ఆస్తుల విలువ చూస్తుంటే కళ్లు తిరిగేలా ఉంది. ఇంతగా తండ్రీ కొడుకులు కలసి కూడబెట్టిన ఆస్తల విలువ వేలకోట్లలో ఉంటుంది. అవినీతి ని న్యాయస్థానాల్లో రుజువుచేయడం అంతిమంగా ముఖ్యం. కేసులు నీరుగారకుండా ప్రభుత్వం ఎంతగా నిజాయితీ ప్రదర్శిస్తుందన్నది కూడా ముఖ్యం. ఇకపోతే తాజాగా దేశ రాజధానిలో చోటుచేసుకున్న లిక్కర్ స్కామ్.. తెలంగాణకు తాకింది.

లిక్కర్ మాఫియాలో తెలంగాణ సీఎం కేసీఆర్



కూతురు కల్వకుంట్ల కవిత పాత్ర ఉందని బీజేపీ ఎంపీ పర్వేశ్ వర్మ ఆరోపించారు. ఈ క్రమంలో సంచలన విషయాలను వెలుగులోకి తీసుకువచ్చారు. లిక్కర్ మాఫియా వ్యవహారంపై సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుమార్తె కవిత ఆధ్వర్యంలోనే ఢిల్లీలోని ఓబెరాయ్ హోటల్‌లో లిక్కర్ సెటిల్‌మెంట్లు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. కవిత దక్షిణ భారతదేశానికి చెందిన లిక్కర్ వ్యాపారులను ఢిల్లీకి తీసుకువచ్చారని, కల్వకుంట్ల కవిత ద్వారానే రెడ్డి బ్రదర్స్, మాగుంట ఫ్యామిలీ ఢిల్లీకి వచ్చింది. వీరి ద్వారానే పంజాబ్, గోవా ఎన్నికల కోసం ఆప్ నాయకులకు అడ్వాన్స్‌గా డబ్బులు అందించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఢిల్లీ లిక్కర్ పాలసీని ఓబెరాయ్ హోటల్‌లో తయారు చేశారు. లిక్కర్ పాలసీలో లబ్దిపొందిన చాలా మంది వ్యాపారులు ఈ సమావేశాలకు వచ్చారు. కవితసైతం చాలాసార్లు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఎవరెవరికి లైసెన్స్ లు ఇవ్వాలనే విషయంలోనూ కవిత మధ్యవర్తిత్వం వహించారు. పంజాబ్‌లో చద్దా ఫ్యామిలీకి చెందిన సీజ్డ్ లిక్కర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు కవిత మధ్యవర్తిగా వ్యవహరించారు. ఆ ఫ్యాక్టరీని ఓపెన్ చేయించి నందుకు రూ. 4.50కోట్లు కవిత ద్వారా ఢిల్లీ ఉపముఖ్యమంత్రి సిసోడియాకు అందాయి. ఇక, చద్దాస్ ఫ్యాక్టరీని ఓపెన్ చేసినందుకుగానూ రూ. 3 కోట్ల క్యాష్, కోటిన్నర క్రెడిట్ నోట్ రూపంలో సిసోడియాకు ముడుపులు అందాయి. ఈ డబ్బు మొత్తం కవిత ద్వారానే సిసోడియాకు అందింది. డబ్బు అందగానే చద్దాస్ ఫ్యాక్టరీని రీఓపెన్ చేశారు. తెలంగాణాలోని లిక్కర్ పాలసీని ఢిల్లీ, పంజాబ్, బెంగాల్‌లో అమలు చేసేలా కవిత మంతనాలు చేసారన్నది ప్రధాన ఆరోపణ. దీనిని కవిత తీవ్రంగా ఖండించడమే గాకుండా దమ్ముంటే దర్యాప్తు చేయించుకోవాలని సవాల్ చేశారు. ఇక కాళేశ్వరం విషయంలో విమర్శలు వస్తూనే ఉన్నాయి. అది కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా మారిందని అమిత్ షా ఆరోపించారు. ఇలా ఆరోపణలు చేస్తున్న వారు నిజాయితీగా దర్యాప్తు చేయించాలి. నిజాలు నిగ్గు లేద్చాలి. రాజకీయనేతలు ఎవరైనా అవినీతి నిగ్గు తేల్చాలి. ప్రజాధనాన్ని మెక్కిన రాజకీయ నేతలను బొక్కలో తోయాల్సిందే. ఆరోపణలతో రాజకీయ లబ్ది పొందే యత్నాలు మానాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

## చేతులు కాలాక... ఆకులు పడితే ఏం లాభం!

మృగరాజు అకాల మరణవార్త విని అడవిలో జంతువులన్నీ శోకసముద్రంలో మునిగిపోయాయి. అన్ని మృగరాజు నివాసానికి చేరుకున్నాయి.వారి కుటుంబాన్ని ఓదార్చాయి. మృగరాజు సింహం పరిపాలనలో జంతువులు సౌఖ్యంగా ఉన్నాయని, సదా అడవి క్షేమాన్ని ని కాంక్షించే మృగరాజు మరణం తీరనిలోటని విచారం వ్యక్తం చేశాయి. మృగరాజు కుమారుడు చిన్న సింహం తండ్రి అంత్యక్రియలు పూర్తి చేసింది. అడవి లోని జంతువులు సమావేశం ఏర్పాటు చేసి, అడవి కి కొత్త రాజును ఎంపిక చేయడానికి సమాలోచనలు చేశాయి. చిన్న సింహం తానే అడవికి రాజు గా ఉంటాననిముందుకు వచ్చింది. అయితే పెద్దపులి, , ఏనుగు మొదలైన జంతువులు నీకు పరిపాలన అనుభవం లేదని, నీవు చిన్న వయసులో ఉన్నావని, నిన్ను రాజుగా చేయడం కుదరదు అని చెబుతూ, తాత్కాలికముగా ఎలుగుబంటి ని అడవికి రాజు గా ఎంపిక చేశాయి.

చిన్న సింహమునకు ఇది రుచించలేదు. తన అసహనాన్ని బాహాటంగానే వినిపించింది. ఎలుగు బంటి చక్కగా పరిపాలన సాగించింది. జంతువులన్నీ ఆనందంగా ఉన్నాయి. చిన్న సింహం మాత్రం తాను రాజు కావాలని కలలు కంటూ, అడవిలోని జంతువులను అక్క బావ మామ తాత అన్నయ్య అంటూ పలకరిస్తూ, నా తండ్రి మరణం వలన నేనే రాజు కావాలి కానీ కొందరు నన్ను రాజు ను కానివ్వకుండాచేశారని, నేను రాజు నైతే మిమ్మల్నందర్నీ చక్కగా చూసుకుంటానని, వారిదగ్గర మొసలి కన్నీరు కారుస్తూ వారి సానుభూతి పొందడానికి ప్రయత్నం చేసేది.

ఎలుగుబంటి పాలన చక్కగా ఉన్నప్పటికీ, జంతువులు చిన్న సింహం ముసలి కన్నీరు కు కరిగిపోయితాత్కాలికంగా రాజుగా నియమించిన ఎలుగుబంటిని తొలగించి, చిన్న సింహాన్ని అడవికి రాజు గా ప్రకటించాయి.ఎలుగుబంటి కూడా ఎటువంటి అసమ్మతి తెలుపకుండా, చిన్న సింహం ను రాజుగా అంగీకరించింది.

రాజు చిన్న సింహం అడవిలోని అన్ని జంతువులను ఒకే రకంగా చూడకుండా, తనకు కు కు కుమద్దతు ప్రకటించి వారిని అక్కున చేర్చుకుంటూ, మిగిలిన జంతువులను ఇబ్బంది పెట్టేది. అడవిలోని జంతువులు చాలా బాధపడ్డా యి. తాము చిన్న సింహం మొసలి కన్నీరు కుకరిగిపోయి, పరిపాలన చేయలేని ఒక మూరు?డికి రాజుగా



తనకు అందివచ్చిన అవకాశాన్ని చిన్న సింహం అందిపుచ్చుకొని తన తండ్రి మరణం తర్వాత తనను రాజు గా ప్రకటించడానికి ఇష్టపడని పెద్ద పులి, ఏనుగు వంటి జంతువులను ఇబ్బంది పెడుతూ, కక్ష సాధించడం మొదలు పెట్టింది. అనవసరంగా వారిని దూషించడం చేసేది.

చేశామనిమబాధపడ్డాయి. చేతులు కాలాక ఆకులు పడితే లాభం ఏమిటంనీ వగసి , సింహం లోమార్పు ఆ దేవుడే కలిగించాలని భగవంతుని వేడుకుంటూ , తాము చేసిన తప్పుకు తామే బాధపడుతూ నివసించ సాగాయి.

మొర్రి గోపి, కవిటి,
శ్రీకాకుళం జిల్లా8897882202

## కెమెరాకే ట్రిక్కులు నేర్పిన రాజన్ బాబు

### ఆగస్టు 24... కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు వర్ధంతి

అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యాలు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పడం సాధ్యం. అంతటి శక్తివంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫొటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం.

బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగష్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయా గ్రహణంలో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న కరీంనగర్ జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు. బాల్యంలో రంగులు వేయడం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు,

మంచి చిత్రకారుడు కావల్సి ఉండగా, కుంచె నుండి కెమెరాకు మారడం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువు తున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రాలు పెక్కుమంది ప్రశంసలు అందుకొని రాజన్ లోని ఛాయాగ్రాహకుడిని వెలికి తీసింది. హైదరాబాదు లోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రహకుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడయి, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటొగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దాడు.

ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయాచిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందాడు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయాగ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు.

డిజిటల్ ఛాయాగ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్కరూం (చీకటి గది) లోనే స్థిర



రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయటానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయనిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటోషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భుతాలు చేశారు. తన కళా నైపుణ్యంతో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శించి, పలువురి ప్రశంసలందుకున్నరు. రాజన్ తీసిన నగ్న చిత్రాలలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠాలలో భాగంగా బోధించ టానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హోదాకు చిహ్నమైన Hasselblad-medium-format camera కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా Asahi Pentax నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ Canon 400D వాడే వాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందులోని వ్యాకరణమే Composition, Color, Space, Form, Proper Exposure, Angle and Light అని వివరించే వారు. ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయా గ్రాహకుడవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటొగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరా బాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫోటోగ్రఫీ కళా కారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494




**తెలుగు భాషాభిమానుల, పాఠకుల కోసం....**

తెలుగు భాషపై అభిమానంతో, అనురక్తితో గత నెలరోజులుగా, బహుభాషావేత్త, భాషాశాస్త్రవేత్త, పండితుడు, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ బిరుదుచే గౌరవింపబడిన డా. నలిమెల భాస్కర్,. ప్రతి రోజు ముఖపుస్తకంలో రాస్తున్న విలువైన తెలుగు భాషా సొగసులను, విరుపులను, జాతీయాలను, వాడుక పదాల పుట్టుపూర్వోత్తరాలను కలగలిపి, ఇతర భాషలలో ఉన్న సమానార్థకాలను విశ్లేషిస్తున్నారు. ఆయన కలం నుండి జాలువారుతున్న అనేక అంశాలను, తెలుగు భాషాపై అనురక్తిగల పాఠకుల కోసం ప్రతిరోజూ కొన్నిటిని అందిస్తున్నాం. -ఎడిటర్

## కిల కిలా నవ్వింది

కథ,నవలల్లాంటి ప్రక్రియలు కలిగిన తెలుగు కాల్పనిక సాహిత్యం లో సాధారణంగా మనం "ఆయన పకాలున నవ్వాడు", "ఆమె పక పకా నవ్వింది","వాళ్లు పక్కున నవ్వారు"వంటి వాక్యాలు చదువుతూ వుంటాం.వీటికి దాదాపు సమానార్థకంగా తెలంగాణ లో "పక్కడ పక్కడ నవ్విండు"అనేది వున్నది.ఇంకా క్రింద కొన్ని సుమారుగా సమానమైన వాటిని చూదాం:1.పగలబడి నవ్వాడు...ఇర్గ నవ్విండు

2.కిల కిలా నవ్వింది...కిల్ల కిల్ల నవ్వింది

3.కిసుక్కున నవ్వారు.. కిస్స కిస్స నవ్విండ్రు

4.పొట్ట చెక్కలయ్యింది నవ్వుతూ... కడుపు పల్గి పోయింది నవ్వీ నవ్వీ

5వెర్రి నవ్వు... పిచ్చి నవ్వు

6తుంటరి నవ్వు... కొంటె నవ్వు

7పసి నవ్వు...మొల్క నవ్వు

8వ్యంగ్యంగా నవ్వాడు..వంకర నవ్వు

9వెటకారపు నవ్వు... ఎడ్డి నవ్వు

10పళ్ళికిలించాడు..పండ్లిగిలిచ్చిండు

11చక్కిలిగింతలు,గిలిగింతలు... చక్కిలి గులగుల

12వికటాట్టహాసం...విలన్ నవ్వు,పెద్ద నవ్వు

13కహ కహ నవ్వు.. దయ్యపు నవ్వు?

14చిరునవ్వుతో పిలిచాడు.. చిన్నగ నవ్వుకుంట పిలిచిండు

15చిరు దరహాసం,మంద స్మితం..చిన్న నవ్వు

16వింత నవ్వు.. .ఇచ్చంత్రపు నవ్వు

17నవ్వు............నవ్వు,నగు

18నగుమోము.....నవ్వుమొకం

ఇలా ఎన్నెన్నో నవ్వులు. తెలంగాణ లో "నవ్వు,నగు"అనే రెండు రూపాలూ వున్నాయి. నిజామాబాద్ ప్రాంతంలో "నగస్తున్నది"అంటారు. నిజానికి "నగవు"అనేదే మూలపదం.అది పిదప "నవ్వు"ఐంది, వలదు వద్దు, కొలది కొద్ది, మొలక మొక్క, పడక పక్క,అలదు అద్దు,మరల మల్ల (తెలంగాణ లో),నతికి నక్కి(ఆంధ్రలో) ఐనట్లు. "శిల్క నవ్వు" మాత్రం తెలంగాణ లోనే వుందా అన్నది తేల్చాలి.ఏది ఏమైనా.. "నవ్వేటోల్ల ముందర జారి పడ్డట్లు" మాత్రం కావద్దు సుమా!

డా.నల్లిమెల భాస్కర్ (20-07-2022)

## రాజస్థాన్‌లో సవాల్ విసురుతున్న ఆప్

### రానున్న అన్ని రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఆప్ కీలకం

### బిజెపికి ప్రతిష్టాత్మకంగా పలు రాష్ట్రాల ఎన్నికలు

న్యూఢిల్లీ,ఆగస్ట22( : ఢిల్లీ, పంజాబ్‌లో తిరుగలేని విజయాలను సొంత చేసుకున్న ఆప్ గుజరాత్‌ను ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుందని పసరిశీలకులతో పాటు బిజెపి నేతలు కూడా అంచనా వేస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ వ్యయహార శైలిపై ప్రజల్లో నమ్మకాలు పెరుగుతున్నాయి. మోడీ వ్యయహార శైలితో పోలిస్తే ఆప్ ప్రజలకు దగ్గరవుతోంది. గుజరాత్‌లో 1995 నుంచి వరుసగా ఆరుసార్లు విజయం సాధిస్తూ వచ్చిన బీజేపీ ఈ ఏడాది చివరలో ఏడోసారి ఎన్నికలను ఎదుర్కొబోతున్నది. వరుసగా ఆరుసార్లు గెలిచి నప్పటికీ వచ్చే ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనని ఆ పార్టీ నేతల్లో జంకు కనిపిస్తున్నది. ఆప్ కూడా ఇక బిజెపితో అమీతుమీకి సిద్ధం అవుతోంది. బిజెపిని దెబ్బకొట్టగలిగే సత్తా మకు మా÷–తరమే ఉందన్న భావనను ప్రజల్లో కలిగిస్తోంది. ఇకపోతే మరో ఏడాదిన్నరలో ఏడు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావించాలి. ఈ ఎన్నికల్లో విజయం కీలకం కానుండటంతో అవి బీజేపీకి పరీక్ష కానున్నాయి. ఈ ఏడాది చివరలో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, వచ్చే ఏడాది కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. గుజరాత్ ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాకు, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు సొంత రాష్ట్రాలు కావడంతో ఈ ఎన్నికలు బీజేపీకి అగ్నిపరీక్షేనని చెప్పవచ్చు. ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు బీజేపీకి ఏ మాత్రం అనుకూలంగా లేకున్నా 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుందని పరిశీలకుల అంచనా. గుజరాత్‌లో 1995 నుంచి వరుసగా ఆరుసార్లు విజయం సాధిస్తూ వచ్చిన బీజేపీ ఈ ఏడాది చివరలో ఏడోసారి ఎన్నికలను ఎదుర్కొబోతున్నది. వరుసగా ఆరుసార్లు గెలిచినప్పటికీ వచ్చే ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయోనని భయం వెన్నాడుతోంది. 2017లో జరిగిన ఎన్నికలలో బీజేపీ ఆశించినంత మెజార్టీ సాధించలేకపోయింది. అంతకుముందు జరిగిన ఎన్నికల్లో మొత్తం 182 సీట్లకుగాను 127 సీట్లు దక్కించు కున్న బీజేపీ, గత అసెంబ్లీ ఎన్నికలలో బొటాబొటిగా 99 సీట్లు మాత్రమే గెలుచుకున్నది. కాంగ్రెస్ 77 సీట్లను గెలుచుకొని గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీకి గట్టి పట్టున్న గుజరాత్‌లో బొటాబొటీ సీట్లు దక్కడంతో ఈ ఏడాది చివరలో జరుగబోయే ఎన్నికల్లో ఫలితం ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నది. పైగా ఆప్ ఇక్కడ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. పట్టును పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఈ రాష్ట్రం పార్టీ అగ్రనేతలు, కేంద్ర ప్రభుత్వ అధినేతల సొంత రాష్ట్రం కావడంతో బీజేపీకి మరింత ప్రతిష్మాత్మకంగా మారింది. హిమాచల్‌ప్రదేశ్ కూడా బీజేపీకి అత్యంత కీలకమైనదే. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సొంత రాష్ట్రం ఇది. కాగా 1990 నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికలను విశ్లేషిస్తే హిమాచల్‌ప్రదేశ్‌లో రెండోసారి ఏ పార్టీ కూడా గెలువలేదు. పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాలలో పాగా వేసిన అమ్ ఆద్మీ పార్టీ ఈసారి గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో పోటీకి సన్నద్ధం అవుతున్నది. గతంలో కాంగ్రెస్–బీజేపీకి ముఖాముఖిగా జరిగిన ఎన్నికలలో బీజేపీ గట్టెక్కినప్పటికీ, త్రిముఖ పోటీలో విజయం సాధించడం ఆషామాషీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే విపక్షాల ధోరణిలో కూడా మార్పు రావచ్చు. కలసికట్టుగా ముందుకు నడిచేందుకు అడుగులు వేసే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఐదు రాష్ట్రాలు మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. మధ్యప్రదేశ్, కర్ణాటకలో బీజేపీ అధికారంలో ఉండగా, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయి. మధ్యప్రదేశ్, కర్ణాటకలో అధికారాన్ని కాపాడుకోవడం ఒక ఎత్తు అయితే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్‌ను గద్దె దింపి అధికారంలోకి రావడం ఎంత మేరకు ఫలిస్తుందో వేచిచూడాలి. మధ్యప్రదేశ్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించింది. కానీ రెండేండ్లు తిరగకముందే కాంగ్రెస్ పార్టీకి చెందిన జ్యోతిరాదిత్య వర్గం ఇచ్చిన మద్దతుతో దొడ్డిదారిన బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. కర్ణాటకలో ఇదే రీతిన కాంగ్రెస్‌లో తిరుగుబాటును ప్రోత్సహించి గద్దె నెక్కింది. దక్షిణాదిలో ఒక్క కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలో కూడా గెలుపొందుతామని దూకుడు ప్రదర్శిస్తోంది. తెలంగాణలో 2018లో జరిగిన ఎన్నికలలో బిజెపి ఒకేఒక్క స్థానాన్ని మాత్రం గెలుచుకోగలిగింది. తనరవాత మరిన పరిస్థితుల్లో దుబ్బాక, హుజరాబాద్‌లో గెలిచి మూడు సీట్లకు పెంచుకున్నది. ఇక మునుగోడులోనే విజయం సాధిస్తామన్న ధీమాలో ఉంది.

# రాష్ట్రపతి ముర్ముతో సోనియా భేటీ

- ఎఐసిసి కార్యాలయంలో జోడో యాత్రపై చర్చ
- సెప్టెంబర్ 7నుంచి ప్రారంభించనున్న కాంగ్రెస్
- 12 రాష్ట్రాల మీదుగా రాహుల్ యాత్ర
- లోగో, ట్యాగ్‌లైన్, పోస్టర్ విడుదల
- 3500కి.మీ మేర సాగనున్న యాత్ర
- యాత్ర లోగో, ట్యాగ్‌లైన్ విడుదల చేసిన సీనియర్ నేతలు



న్యూఢిల్లీ,అగస్టు23: క్రాంగెస్ పార్టీలో సాగుతున్న అంతర్గత విభేదాల మధ్య సోనియా గాంధీ ఎట్టకేలకు రాష్ట్రపతిని కలిశారు. ఈ మేరకు సోనియాగాంధీ మంగళవారం రాష్ట్రపతి భవన్ ద్రౌపది ముర్మును కలిసి ఆమెని అభినందించారు. మర్యాదపూర్వకంగానే ఈ భేటీ జరిగింది. ఇటీవలే సోనియా గాంధీ రెండుసార్లు కరోనా బారిన పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలతో అట్టుడుకిపోతుంది. ఇటీవలే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆనంద్ శర్మ ఆ పార్టీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదికి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. తనను పదే పదే అవమానించడంతో రాజీనామ చేయక తప్పడం లేదని వాపోయారు. దీంతో ఆయన్ని శాంతింప చేయడానికి హిమచల్‌ప్రదేశ్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ చైర్మన్ రాజీవ్ శుక్లాని పంపారు. ఆ తర్వాత ఆయన రాజీవ్ శర్మను కలిసి మాట్లాడిన తదనంతరం సోనియాను కలిసేందుకు ఢిల్లీ పయనమయ్యారు. ఇదిలావుంటే కాంగ్రెస్ దేశవ్యాప్తంగా యాత్ర నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తోంది. భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టబోతోంది. ఈ యాత్రపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులంతా సమావేశమయ్యారు. ఢిల్లీలోని ఎఐసిసిలో భేటీ అయిన ఈ నేతలు.. భారత్ జోడో యాత్రకు సంబంధించి ట్యాగ్ లైన్, లోగో, కరపత్రంతో పాటు వెబ్ సైట్ నూ రిలీజ్ చేశారు. సెప్టెంబర్ 7న ప్రారంభం కానున్న ఈ యాత్రకు రాహుల్ గాంధీ అధ్యక్షత వహించనున్నారు. దాదాపు 5 నెలల పాటు సాగనున్న ఈ యాత్ర 12 రాష్ట్రాల్లో జరగనుంది. మొత్తం 3,500 కిలోమీటర్ల మేర ప్రయాణించనున్నారు. రోజుకు 25 కిలోమీటర్ల చొప్పున పాదయాత్ర చేస్తారు. కాగా సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు పలువురు పార్టీ నాయకులు పాదయాత్రలు, ర్యాలీలు సహా పలు పబ్లిక్ మీటింగ్స్‌లోనూ పాల్గొననున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తీవ్ర పరాజయం పొందిన విషయం అందరికి తెలిసిందే. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ గట్టి సంకల్పంతో ఉంది. ఈ సందర్భంగా యాత్ర వివరాలను జైరామ్ రమేశ్, దిగ్విజయ్ సింగ్‌లు వివరించారు.

## మొదటి వారంలో ఉచిత చేపపిల్లలు పంపిణీ

**రూ. 88.53కోట్లతో 68కోట్ల చేప పిల్లలు**
**24.50 కోట్ల వ్యయంతో 10కోట్ల రొయ్య పిల్లలు**
**అధికారులతో సమీక్షలో మంత్రి తలసాని వెల్లడి**

హైదరాబాద్,అగస్టు23: వచ్చే నెల మొదటి వారంలో ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. మాసాబ్ ట్యాంక్‌లోని మత్స్యశాఖ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ



అధర్ సిన్హా, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యాతో కలిసి అన్ని జిల్లల మత్స్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నీటితో కళకళలాడు తున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది 26,778 నీటి వనరుల్లో రూ. 88.53 కోట్ల వ్యయంతో 68 కోట్ల చేప పిల్లలు, 24.50 కోట్ల రూపాయల వ్యయంతో 275 నీటి వనరుల్లో 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేస్తామని చెప్పారు. సెప్టెంబర్ మొదటి వారం వరకు చేప, రొయ్య పిల్లల సరఫరాకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా ఉన్న చేప పిల్లలను మాత్రమే విడుదల చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని తిరస్కరించాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశించారు తిరస్కరించేందుకు గల కారణాలను కూడా కమిషనర్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చేప పిల్లల విడుదల సమయంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్య సహకార సొసైటీల సభ్యులను భాగస్వాములను చేయాలని సూచించారు. ఒకరోజు ముందే సంబంధిత సొసైటీ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. చేప పిల్లల విడుదల పక్రియను తప్పనిసరిగా వీడియో చిత్రీకరణ చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశించారు. ఉదయం 9 గంటలలోపే చేప పిల్లల విడుదల పక్రియను పూర్తి చేయాలన్నారు. విడుదల పక్రియ పూర్తయిన వెంటనే సంబధిత మత్స్యకారుల కు విడుదల చేసిన చేప పిల్లల సంఖ్య, రకాలను వివరించాలని, ప్రత్యేక ధృవీకరణ పత్రంలో వివరాలను నమోదు చేసే లా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కార్యాలయలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి, తగు ఆదేశాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతిరోజూ ఎన్ని చేప, రొయ్య పిల్లలను ఎన్ని నీటి వనరుల్లో విడుదల చేశారో ఆ వివరాలను టీ మత్స్య పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. చేప పిల్లల లెక్కింపు లో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా, సమయం వృథా కాకుండా ఉండేందుకు అవసరమైన మేరకు మిషన్లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ లచ్చిరాం భూక్యా ను మంత్రి ఆదేశించారు. ఏ చెరువులో ఎంత నీరుందో పర్యవేక్షించేందుకు ఇప్పటి వరకు 26 వేల నీటి వనరులను జియో ట్యాగింగ్ చేశామని తెలిపారు. దీనివల్ల 2016-17 నుంచి ప్రారంభించిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రంలో మత్స్యసంపద ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మత్స్యకారుల ఉపాధి అవకాశాలు కూడా ఎంతో మెరుగయ్యాయని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు.

లిక్కర్ స్కామ్ దృష్టి మరల్చే

# కుట్ర

మొదటిపేజీ తరువాయి..

చేసిన పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు తరలించి గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీఆర్ఎస్ అక్రమాలు ప్రశ్నిస్తుందుకే బీజేపీ శ్రేణులను అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. మునుగోడులో టీఆర్ఎస్ అట్టర్ సభ ఫ్లాప్ అయ్యిందన్న ఆయన..బీజేపీ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చినట్లు తెలిపారు. మునుగోడులో బీజేపీ గెలుస్తుందనే భయం కేసీఆర్ కు పట్టుకుందని.. అందుకే శాంతియుతంగా దీక్ష చేస్తుంటే అడ్డుకున్నారన్నారు. దేవురుప్పలలో మహిళలని కూడా చూడకుండా టీఆర్ఎస్ గూండాలు దాడి చేసి గాయపర్చారని..అయినా తెగించి మహిళలు టీఆర్ఎస్ గూండాల దాడిని తిప్పికొట్టారని చెప్పారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా అని దేశమంతా నివ్వెరబోతోందని బండి సంజయ్ మండిపడ్డారు. టీఆర్ఎస్ నాయకులే కేసీఆర్ తీరును అసహ్యించుకుంటున్నారని.. కేసీఆర్ తన స్థాయిని మరిచి వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజల కోసం ఎన్ని దాడులు అయినా భరిస్తామని..ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం పాదయాత్ర కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీఎం కేసీఆర్‌కు కూడా ప్రమేయం ఉందని బండి సంజయ్ ఆరోపించారు. బీజేపీయేతర పక్షాలను ఏకం చేసేందుకు ఢిల్లీ వెళ్తున్నట్లు కేసీఆర్ చెప్పుకొన్నారని, కానీ, లిక్కర్ మాఫియాను ఏకం చేసేందుకు, లిక్కర్ ఫ్రంట్ ఏర్పాటు కోసమే ఆయన ఢిల్లీ, పంజాబ్ వెళున్నారని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కేసీఆర్ కుటుంబంపైనే ఆరోపణలు వచ్చాయని, దీనిపై కేసీఆర్, కేటీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రతి దానికీ స్పందించే ట్విటర్ టిల్లు ఈ విషయంలో ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. తన కుటుంబ సభ్యురాలిపైనే ఆరోపణలు వస్తే ఎందుకు ట్వీట్ చేయడం లేదని ప్రశ్నించారు. లిక్కర్ దందాలో ఉన్న వ్యక్తులతో కేసీఆర్‌కు సంబంధం ఉంది. తరచూ ఢిల్లీ వెళ్లేది వారిని కలవడానికే. పంజాబ్‌కు పోయింది కూడా రైతులకు డబ్బులు ఇవ్వడానికి కాదు. లిక్కర్ మాఫియా ను సిండికేట్ చేసి పార్ట్‌నర్‌షిప్ పొందడానికే! ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో లిక్కర్ మాఫియాను కలిశారా లేదా!? మాఫియాకు చెందిన వ్యక్తి ఏర్పాటు చేసిన విమానంలో ఢిల్లీకి పోయారా? లేదా!? వారితో మీ కుటుంబ సభ్యులకు పరిచయాలు ఉన్నాయా? లేవా!?‘ అని నిలదీశారు. గతంలో డ్రగ్స్ కేసులోనూ కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు వినిపించాయని, ఇప్పుడు లిక్కర్ మాఫియాలో వారి హస్తం ఉందని, భవిష్యత్తులో ఇంకేం బయటకు వస్తాయో చూడాలని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించడంపై సంజయ్ స్పందించారు. సంబంధం లేదంటే విచారణ ఆగేది కాదని, కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయంపై త్వరలోనే నిజాలు బయటకు వస్తాయన్నారు. ప్రజాసంగ్రామ పాదయాత్రకు కేంద్ర బలగాలు కావాలని బండి సంజయ్ కోరారు. దీనిపై కేంద్రానికి లేఖ రాసిన ఆయన రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో యాత్రను ఆపే ప్రసక్తే లేదని.. టీఆర్ఎస్ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా సంగ్రామ యాత్ర యాథావిధిగా భద్రకాళి ఆలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. శాంతియుతంగా నిర్వహి స్తున్న పాదయాత్రను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే తీరని మచ్చ అని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను, అవినీతి అక్రమాలను ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్న టీఆర్ఎస్ పై న్యాయపరంగా పోరాటం చేస్తామని బండి సంజయ్ తెలిపారు. సీఎం కేసీఆర్ కుటుంబసభ్యులు అవినీతి అక్రమాలు బయటపెడుతున్నందుకే పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. పాదయాత్రకు భద్రత ఇవ్వాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనని తేల్చి చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా శాంతియుతంగా గాంధేయ పద్ధతిలో తమ నిరసనను వ్యక్తం చేయాలని బీజేపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ ను అరెస్టు చేయడంతో రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయి. ఆయన్ను అరెస్టు చేయడంపట్ల బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శాంతియుతంగా దీక్ష చేపట్టాలని ప్రయత్నిస్తే అరెస్టు చేయడం దారుణమన్నారు.
పామునూరు వద్ద అరెస్టు చేసిన అనంతరం కరీంనగర్ వైపుకు తరలించి ఇంట్లో గృహనిర్బంధం చేశారు. కవిత ఇంటి ముందు నిరసనకు వెళ్లిన కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ ధర్మదీక్ష చేస్తానని సంజయ్ ప్రకటించడంతో పోలీసులు పాదయాత్ర శిబిరం దగ్గర పెద్ద ఎత్తున మోహరించారు. ఆ తర్వాత అరెస్ట్ చేసి పోలీస్ వాహనాన్ని ఎక్కించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీస్ వాహనం ముందుకు వెళ్లకుండా బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు అడ్డు వచ్చిన వారిని ఈడ్చి పారేశారు. మహిళా కార్యకర్తలను కూడా అక్కడి నుంచి పంపించేశారు. ఈ క్రమంలో బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. పాదయాత్ర ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదని, 27న భద్రకాళి అమ్మవారి దేవాలయం దగ్గర ముగింపు ఉంటుందని... పాదయాత్ర ముగింపు సందర్భంగా 27న వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని బండి సంజయ్ వెల్లడించారు. పోలీసులు, కార్యకర్తలకు మధ్య జరిగిన



తోపులాటలో పలువురు కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. వెంటనే వాళ్లను అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. అరెస్ట్ సమయంలో పోలీసులు దారుణంగా ప్రవర్తించారని కార్యకర్తలు ఆరోపించారు. సీఎం కేసీఆర్ నయా నిజాం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బండి సంజయ్ ను హౌజ్ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. బండి సంజయ్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలపడుతోందని..బీజేపీ బలపడటాన్ని కేసీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బాష దారుణమన్నారు. ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే విధంగా కేసీఆర్ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ కేసీఆర్‌ను ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శించలేదన్నారు. కానీ కేసీఆర్ ప్రధాని మోడీపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ ను ఓడించినా బుద్ధిరావడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో కేసీఆర్ దళితబంధుతో ఓట్లను కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కానీ కేసీఆర్ అహంకారాన్ని ప్రజలు ఓడించారని చెప్పారు. కేసీఆర్ డబ్బు రాజకీయాలను ఓడించారన్నారు. తెలంగాణలో సూర్యుడు ఉదయిస్తాడు.. కమలం వికసిస్తుందన్నారు. కేసీఆర్ పాలనను వ్యతిరేకిస్తున్నారు..తెలంగాణలో కేసీఆర్, కల్వకుంట్ల వ్యతిరేక వాతావరణం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ పాలనను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. బండి సంజయ్ దీక్ష చేస్తే కొంపలు మునిగినట్లు కిటికీల ఊచలు కట్ చేసి అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. టీఆర్ఎస్ వచ్చాక పోలీసు వ్యవస్థనే భ్రష్టు పట్టించారని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఫోన్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీశారు. నిన్న ఎమ్మెల్సీ కవిత ఇంటి వద్ద జరిగిన నిరసన కార్యక్రమం..ఇవాళ బండి సంజయ్ హౌజ్ అరెస్ట్..ప్రస్తుత పరిణామాలను అడిగి తెలుసుకున్నారు.

మా జోలికి వస్తే

# ఖబర్దార్

మొదటిపేజీ తరువాయి..

టీఆర్ఎస్ నేతలు స్పందించారు. హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో టీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడుతూ.. ఈడీ-ఐటీ కేసు వివరాలు బీజేపీ వాళ్లకు ముందే ఎలా తెలుస్తాయి. మా బతుకమ్మ జోలికి వస్తే, మీ బతుకులు ఆగం అయిపోతాయి. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేసి, రౌడీయిజం చేస్తారా?. రౌడీయిజం కాకుండా మళ్లీ దీక్షలు, నిరసనలా? అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతిలో ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు కీలు బొమ్మలుగా మారాయని ఆరోపించారు. కార్పొరేట్లు అంబానీ, అదానీ చేతిలో మోదీ కీలుబొమ్మగా మారిపోయారు. దర్యాప్తు సంస్థలు ఎవరి మీదనైనా దాడులు చేయాలంటే.. వారు మోదీకి వ్యతిరేకులైనా అయి ఉండాలి.. లేదా బీజేపీలో చేరనివారైనా అయి ఉండాలన్నారు. మరోవైపు.. కవిత ఇంటి వద్ద ఆందోళనకు దిగిన 26 మంది బీజేపీ నేతను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక, కవిత ఇంటి వద్ద ఆందోళనల నేపథ్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, టీఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు.. ఆమె ఇంటికి చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మీడియాతో మాట్లాడుతూ.. భౌతిక దాడులు చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. మా పార్టీ మంత్రులు, కార్యకర్తలు, వేలాది మంది సైన్యం మీలాగే ఆలోచిస్తే.. మీరు మిగులుతారా?. మీ పార్టీ ఆఫీసులు, ఇళ్లు ఉంటాయా అని హెచ్చరించారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బీజేపీ నేతలు దాడికి దిగడం దారుణమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్‌తో కలిసి మంత్రి మంగళవారం ఎంపీ కవితను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వజ్రోత్సవాల ముగింపు వేడుకలు జరుగుతున్న సమయంలో బీజేపీ నేతలు కవిత ఇంటిపై రావడం దుర్మార్గమని, హేయమైన చర్యని మండిపడ్డారు. బీజేపీ నేతలు, జిల్లా పార్టీ అధ్యక్షుడు రావడం సిగ్గుచేటన్నారు. మీ ఇంట్ల మీదికి రావాలంటే పెద్ద విషయం కాదని, మా టీఆర్ఎస్ సైన్యం ఎంతో తెలుసా? అన్న ఆయన.. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నిన్న ముట్టడికి కారణం ఏంటని..? ఆ అంశంపై మీకు అవగాహన ఉందా? అని ప్రశ్నించారు. ఒక ఎంపీ మాట్లాడిన మాటలను.. తప్పుడు ఆరోపణలను పట్టుకొని బాధ్యత గల వ్యక్తి ఇంటికి రావడం సమంజసం కాదన్నారు. వేలాది సైన్యం తమకూ ఉందని, మీ ఇండ్ల మీద దాడులు, పార్టీ ఆఫీస్‌ల మీదకు వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సంఘీభావం చెప్పడానికి వచ్చిన మా కార్యకర్తలు.. బీజేపీ ఆఫీస్ ముట్టడికి వెళ్తామని అని ఉంటున్నారని, మాకు సంస్కారం ఉందని.. మా పార్టీ అధినేత అది మాకు నేర్పలేదన్నారు. బీజేపీ నేతలు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ నేతలు మాజోలికి వస్తే రోడ్లమీద తిరగరని మంత్రి సత్యవతి రాథోడ్ హెచ్చరించారు. మంగళవారం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కులాల మధ్య మతాల మధ్య గొడవ పెట్టిన ఘనత బీజేపీదేనని, బీజేపీ నేతలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే ముందు చెప్పిరండి అంటూ సూచించారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, సీఎం కేసీఆర్‌కు భయపడి అక్రమ కేసులు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. మహిళా నాయకురాలి ఇంటిపై దౌర్జన్యం చేయడం మంచిపద్ధతి కాదని సత్యవతి మండిపడ్డారు. మా జోలికి వస్తే రోడ్ల మీద తిరగకుండా చేస్తామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బీజేపీ కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎవరిని ముట్టుకున్నా మాడిపోతారన్నారు. ఖబర్దార్ బీజేపీ నాయకులరా..ఇండ్లల్లో చెప్పి బయటకు రండని సత్యవతి రాథోడ్ నిప్పులు చెరిగారు. దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్న ఆమె... కేసీఆర్ కి భయపడి అక్రమంగా కేసులు పెడుతూ వేధింపులకు దిగుతున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా ప్రజల దగ్గరికి వెళుతుందని చెప్పుకొచ్చారు. ఉద్యమ నాయకుడి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక బీజేపీ అక్రమ కేసులతో వేధించే ప్రయత్నం చేస్తున్నారని సత్యవతి రాథోడ్ ఆరోపణలు చేశారు. గతంలో కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంను తీసుకెళ్లి ఢిల్లీ కాళ్ల కింద పెట్టారన్నారు. ఇప్పుడు బీజేపైఎం నేతలు ఇలా మహిళా నాయకురాలి ఇంటిపై



దౌర్జన్యం చేయడం సరైన పద్ధతి కాదని వారించారు. కులాల మధ్య, మతాల మధ్య గొడవ పెట్టిన ఘనత బీజేపీదేనని సత్యవతి రాథోడ్ తీవ్ర విమర్శలు చేశారు. ఎవరు మంచి పని చేస్తే వారిపై ఈడీ కేసులు పెడుతున్నారని ఆమె దుయ్యబట్టారు.
తెలంగాణ బతుకమ్మ కవిత జోలికి వస్తే బీజేపీ బతుకులు ఆగం అవుతాయని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్సీ కవిత ఇంటిని ముట్టడించడాన్ని ఆయన ఖండించారు. దొంగే దొంగ అన్నట్లుగా వాళ్లే దాడి చేస్తారు..వాళ్లే దీక్షలు చేస్తారని విమర్శించారు. టీఆర్ఎస్ దాడులకు పాల్పడితే బీజేపీ తట్టుకుంటుందా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ఎల్పీలో మంగళవారం ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే బాజిరెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ తీరు మార్చుకోకుంటే రానున్న రోజుల్లో తాము కిషన్ రెడ్డి, బండి సంజయ్, అరవింద్ ఇళ్లపై దాడులు చేయాల్సి వస్తదని హెచ్చరించారు. కవితను ఇబ్బందులకు గురిచేసి.. కేసీఆర్ ను రాష్ట్రానికే పరిమితం చేసు కుట్రలు జరుగుతున్నాయని జీవన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ కుటుంబంలో నేతలంతా ప్రజల్లోంచి వచ్చారని..లిక్కర్ స్కాం కేసులో ఎలాంటి విచారణకు అయినా సిద్ధమని కవిత ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. బీజేపీ 8 ఏళ్ల కాలంలో 22వేలకు పైగా ఈడీ, ఐటి కేసులు నమోదు అయ్యాయని.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరగని ఈడీ సోదాలు మోడీ పాలనలో జరుగు తున్నాయన్నారు. బీజేపీ వ్యతిరేక పార్టీలను చీల్చడానికే కేంద్రం ఈడీ, ఐటి, సీబీఐలను వాడుతోంద న్నారు. మోడీ ఈడీ, అమిత్ షా ఐటీ ఇజంకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బీజేపీ రౌడీయిజం, మోదీ ఈడీయిజం తెలంగాణలో నడవవని, కవితపై ఆరోపణలు చేసిన వారిపై లుక్ అవుట్ నోటీసులు ఉన్నాయని గుర్తు చేశారు. కవితమ్మ తెలంగాణ బతుకమ్మ అని.. బతుకమ్మ జోలికి వస్తే బతుకు బుగ్గిపాలేనన్నారు. కవితకు టీఆర్ఎస్ అండగా ఉంటుందని, సీబీఐ.. ఈడీ బీజేపీ జేబు సంస్థలుగా, కీలుబొమ్మలుగా మారాయని విమర్శించారు. ప్రత్యర్థులను వేధించడానికి బీజేపీ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ గెలికి కయ్యం పెట్టుకోవద్దని.. మాకు 60లక్షల సైన్యం ఉందని జీవన్‌రెడ్డి తెలిపారు. తాము తలచుకుంటే బీజేపీ కార్యకర్తలు రోడ్లపై తిరుగరని హెచ్చరించారు. బీజేపీ మాటవింటే, మోదీకి లొంగిపోతే కేసులు మాఫీ అవుతాయని, వినకుంటే సీబీఐ, ఈడీ దాడి చేస్తాయని ఆరోపించారు. సీబీఐ, ఈడీలు బీజేపీ చేరికల కమిటీగా మారాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఫైటర్ అనీ, దేనికి భయపడరని స్పష్టంచేశారు. కేసీఆర్‌ను మానసిక క్షోభకు గురి చేసేందుకు బీజేపీ నేతలు కవితపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అమిత్‌షా ఐటీ ఇజానికి ఎవరూ భయప దరని, బీజేపీ కండువా కప్పుకుంటే కేసులు మాఫీ అవుతాయా? ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని, మోదీకి కూడా అది తప్పదన్నారు. ఈడీ కేసులు పట్టుకొని వేలాడుతున్నారని, ఎన్ని కొలిక్కి వచ్చాయో బీజేపీ నేతలు చెప్పగలరా? నోటీసులు ఇచ్చాక లొంగిపోయిన వారిపై చర్యలు ఎందుకు ఉండవో ఈడీ చెప్పగలదా? అని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ పార్టీ.. రాబందుల పార్టీల మారిందని ఆరోపించారు. ప్రత్యర్థులను వేధించడంలో అన్ని రికార్డులను కేంద్రం అధిగమించిందని, ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలను బీజేపీ కూల్చివేస్తోంద న్నారు. మోదీ, అమిత్ షాల అరాచకాలకు హద్దు లేకుండా పోతోందని, ఇప్పుడు వారి అరాచక దృష్టి తెలంగాణపై పడిందన్నారు. వారిపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఏదీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవితను సంబంధం లేని కేసులో ఇరికించాలని చూస్తున్నారని, ఏక్కడో ఢిల్లీలో జరిగిందట.. మోకాలికి, బోడిగుండుకు లింకుపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇలాంటి చిల్లర రాజకీయాలకు కేసీఆర్ భయపడరని స్పష్టం చేశారు. కేంద్రాన్ని స్పష్టంగా, సూటిగా ప్రశ్నిస్తున్న నేత దేశంలో ఒకే ఒక్కరు సీఎం కేసీఆర్ అనీ, బీజేపీ మోసాలను అన్ని వేదికల్లోనూ ప్రశ్నిస్తున్నారని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. కేసీఆర్ ప్రశ్నలకు మోదీ, అమిత్ షాలకు వణుకుపుడుతోందన్నారు. టీఆర్ఎస్ ఎల్పీలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గణేశ్ గుప్తాతో కలిసి మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని నడుస్తున్నదని మోదీ ప్రభుత్వం కాదని.. ఏడీ (అటెన్షన్ డై వర్షన్) ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అనీ, కేసీఆర్ ఉద్యమ బెబ్బులి అన్నారు. కేసీఆర్‌ను ఎదుర్కోలేక బీజేపీ.. ఎమ్మెల్సీ కవితపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. సీఎంను ఎలా ఎదుర్కోవాలో తెలియక కాషాయ పార్టీ బురద జల్లే రాజకీయం చేస్తుందని ఆరోపించారు. తప్పుడు కేసులకు, కాసులకు టీఆర్ఎస్ లొంగిపోదని, భయపడదని స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీపడి ఉంటే తెలంగాణ




వచ్చి ఉండేదే కాదన్నారు. కళంకితులకు అడ్డ, అక్రమా ర్కులకు అడ్డగా బీజేపీ మారిందని, సీబీఐ సెంట్రల్.. బీజేపీ ఇన్వెస్టిగేషన్‌గా మారిందని ఆరోపించారు. సింధియా, హేమంత బిశ్వ శర్మ బీజేపీలో చేరగానే.. ఈడీ విచారణ ఆగిపోయిందని గుర్తు చేశారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీజేపీ అనుబంధ విభాగాలుగా మారి సీబీఐ, ఈడీలు దాడులు చేస్తున్నాయని, అస్థిర పరిచే రాజకీయాలకు.. అస్థిత్వ రాజకీయాలకు తెలంగాణలో యుద్ధం మొదలైందన్నారు. బండి సంజయ్ చదువుకోలేదని, ఆయనకు ఏం తెలియదన్నారు. కేసీఆర్ ఉద్యమం ప్రారంభించిన రోజు బండి సంజయ్ నెక్కర్లు కూడా వేసుకోలేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఢిల్లీకి సంచులు మోసే వారు.. బీజేపీ నేతలు బూట్లు మోస్తున్నారని, బండి సంజయ్.. బానిస సంజయ్‌లా మారాడని విమర్శించారు. అమిత్ షా చెప్పులు మోస్తాడా? తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు పెట్టాడా?.. ఆత్మగౌరవం తాకట్టు పెట్టే కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణను ఉద్ధరిస్తాయా? అని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ శిఖండి రాజకీయాలు కేసీఆర్‌ను ఏం చేయలేవని, కేసీఆర్‌కు పెద్ద మనసు ఉంది కాబట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు బతికిపోతున్నారన్నారు. ప్రతి ఇంట్లో కేసీఆర్ ఉన్నారని, కవిత ఇంటిపై దాడి చేస్తారా?.. మేం తలచుకుంటే కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తిరగగలరా? అని ప్రశ్నించారు. బండి సంజయ్ బూట్లు మోయడం కాదు.. తెలంగాణకు ఇవ్వాల్సిన ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని, కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు అమిత్‌షాతో సమాధానాలు చెప్పించాలని సూచించారు. తెలంగాణ ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చేందుకు బండి సంజయ్ బానిసలా చెప్పులు మోశారా?.. బీజేపీ నేతలు చవటలు, సన్నాసులు, దద్దమ్మలని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబంపై బీజేపీ బురద జల్లడాన్ని తెలంగాణ సమాజం గమనించాలని, కవిత ఇంటిపై బీజేపీ గుండాల దాడిని ఖండిస్తున్నామని, బీజేపీ నిన్నటి ఘటనపై బేషరతుగా క్షమాపణలు డిమాండ్ చేశారు. మునుగోడు లో బీజేపీకి రాజగోపాల్ కాంట్రాక్టుల కోసం అమ్ముడు పోయాడని, ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోతార న్నారు. మ్మెల్సీ కవితను బద్నాం చేసే బీజేపీ కుట్రను ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. టీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అనే విషయం మరిచిపోవద్దని, దీటుగా బదులిస్తామన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తామని బండి సంజయ్ పదేపదే అంటున్నారని, అరెస్టు చేయడానికి బండి సంజయ్ ఎవడని ప్రశ్నించారు. కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగోళం అవుతుందన్నారు. కుటుంబ రాజకీయాలపై మాట్లాడుతున్నారని, దేశంలో వారసులు లేని పార్టీ ఏదైనా? అని నిలదీశారు. బీజేపీ నేతలపై సీబీఐ, ఈడీ దాడులు ఎందుకు జరుగడం లేదని, వాళ్లు పునీతులా అని మండిపడ్డారు. ఎక్కడో చేసిన కుట్రలు బీజేపీ తెలంగాణలో చేస్తే పుట్టగతులు ఉండవని, బీజేపీకి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ ఓటు బ్యాంకు తప్ప ప్రజల అండ లేదన్నారు. బీజేపీ బెదిరింపు రాజకీయాలు ఇకనైనా మానాలని, కేసీఆర్ కుటుంబంపై బురద జల్లి ఏదో సాధిస్తామని బీజేపీ అనుకుంటే కుదరదని స్పష్టం చేశారు.

## ఘనంగా ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం

**సైనిక్ పురి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా భవన్స్ వివేకానంద కళాశాల లోని ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్





సెల్, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి), కళాశాల విద్యార్థుల కోసం ఎంట్రికన్ పేరుతో డిక్లమేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భవన్స్ వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ బి. నిరైమతి సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో ఈడి సెల్ కోఆర్డినేటర్ యం. తిర్మల్ రావు కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైనిక్‌పురి ఎయిర్ సిఎండిఆర్ విఎస్ఎం, బివిబి వైస్ చైర్మన్ జెఎల్ఎన్ శాస్త్రి హాజరయ్యారు. గౌరవ అతిథులుగా భవన్స్ వివేకానంద కళాశాలలో విజయవంతమైన ఇద్దరు పూర్వ విద్యార్థులు, అలంకృత రిసార్ట్, కన్వెన్షన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదిత్య దీంద్యాల్, బెర్రీ యాడ్స్ అండ్ బ్రాండింగ్ వ్యవస్థాపకుడు సీఈఓ శ్రీమతి ఇంద్రాణి ద్వారంపూడి,వివిధ విభాగాలకు చెందిన 34 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పాల్గొన్నవారు అభిమాన పారిశ్రామికవేత్తగా దుస్తులు ధరించి, వారు ఎదుర్కొన్న అధిగమించిన సమస్యల గురించి మాట్లాడారు.

## ఎల్కతుర్తి మండల బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

**ఎల్కతుర్తి ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** లిక్కర్ కుంభకోణంలో సీఎం కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత కు ప్రమేయం ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలు లభించడంతో



ఎమ్మెల్సీ కవిత పదవికి రాజీనామా చేయాలనీ భాగ్యనగరంలో ధర్నా చేస్తున్న బిజెపి నాయకుల పైన రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ లతో దాడి చేయించి అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ కుమార్ ని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రములో మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, దా మెర గ్రామ ఎంపీటీసీ గొర్రె ఆదం, మండల ప్రధాన కార్యదర్శి కోరే కార్తిక్, మండల ఉపాధ్యక్షులు చిదురాల వెంకటేష్, మహిళా మోర్చ అధ్యక్షురాలు స్వాతి, మరియు దండ దేవేందర్ రెడ్డి, మంతుర్తి శ్రీకాంత్, సోలంకి రాజేశ్వర రావు, పోగుల ప్రశాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ భగవానునికి జై... కొడుతూ ఊరేగింపు

**బచ్చన్నపేట ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం



రామచంద్రపురం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ భగవానుని ప్రతిమను మండపం వద్ద అలంకరించి వివిధ కార్యక్రమాలను నిర్వహించి ఐదవ రోజు మంగళవారం పల్లకి పై ఊరేగించారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు భక్తుల సమక్షంలో గ్రామంలోని వీధి వీధులలో శ్రీకృష్ణ భగవానుని జై కొడుతూ భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవ సమితి జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్, శ్రీకృష్ణ, చేర్యాల కమిటీ అధ్యక్షులు తాటి కొండ పంచాక్షరి జనగాం జిల్లా సేవా సమితి అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్టి ,సభ్యులు ఉపేందర్ , శివకుమార్,శ్రీహరి, లక్ష్మి, చేర్యాల కమిటీ అధ్యక్షులు పంచాక్షరి, రామరాజు,తుకారాం,భాస్కర్, లావణ్య, కవిత, సుభాషిణి పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

- మేగ్వాల్ కులహత్యపై ప్రధాని స్పందించాల్సిందే
- ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ

**జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ఇంద్ర కుమార్ మేగ్వాల్ కులహత్యను నిరసిస్తూ చేపట్టిన "విద్యాసంస్థల బంద్" జిల్లా వ్యాప్తంగా సంపూర్ణంగా విజయవంతమైందని, బంద్ పాటించిన విద్యాసంస్థలకు సహకరించిన అన్నివర్గాల ప్రజలకు, స్పందించిన ప్రతి హృదయానికి ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.ఎఫ్ పక్షాన ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల బంద్ ను ఎం.ఎస్.పి. జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మేగ్వాల్ హత్య జరిగిన తీరును చూసి కోట్లాది మంది ప్రజల హృదయాలు బాధతో ఘోషిస్తుంటే ప్రధానమంత్రి మనస్సు మాత్రం రాయిలా మారిందని, జ్ఞాన వికాస కేంద్రాలుగా వర్ధిల్లాల్సిన విద్యాలయాలు పాలకుల నిర్లక్ష్యం వలన కులతత్వపు కేంద్రాలుగా నిలిచాయని మండిపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల పేర ఉత్సవాల్లో ప్రజల్ని గర్వంగా పాల్గొనమంటున్న పాలకులారా! దళిత వర్గాలకు దేశంలో కుండను ముట్టుకునే కనీస స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లేకుండా పోయిందని, స్వాతంత్ర్య ఫలాలు దళిత,బడుగు బలహీన పేద వర్గాలకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి మౌనం వల్లనే దళితులపై హత్యలకు పాల్పడే కుల ఉన్మాదులు చెలరేగిపోతున్నారు. ఎనిమిది ఏండ్లుగా కుల హత్యలకు పాల్పడే వారిని కఠిన చర్యలు తీసుకుంటే ఇంద్ర మేగ్వాల్ హత్య జరిగి ఉండేది కాదని అన్నారు. తక్షణమే ప్రధానమంత్రి ఇంద్ర మేగ్వాల్ హత్యను ఖండించాలని, హత్యకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని,కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఇలాంటి హత్యలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అంటారనితనాన్ని నిర్మూలించడానికి ప్రధానమంత్రి తక్షణమే దేశ వ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణ ప్రకటించేంత వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జెఏసి మంగళంపల్లి రాజు, ప్రజా కళాకారులు జి.కృష్ణ, టిజివిపి రాష్ట్ర భాద్యులు పిట్టల సురేష్ లు మాట్లాడుతూ.... దేశంలో కుల వివక్షత పాటించడం దేశానికే అవమానమని అన్నారు. కుల నిర్మూలన ,సామాజిక సమానత్వ సాధన దిశగా వచ్చే 25 ఏండ్లుగా ప్రభుత్వాలు పని చేయాలని డిమాండ్ చేశారు.



సామాజిక ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లా మండల, ప్రతి గ్రామ కేంద్రాల్లో విద్యా సంస్థల బంద్ సంపూర్ణంగా విజయవంతమైందని, ఈ బంద్ కు సహకరించిన ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలకు ప్రభుత్వ ఉద్యోగ సిబ్బందికి, విద్యార్థి సంఘాల భాద్యులకు, ప్రజాస్వామిక వాదులకు, స్పందించిన ప్రతి హృదయానికి ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.ఎఫ్, ఎం.ఎస్.పి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎం.ఈ.ఎఫ్ జాతీయ నాయకులు చెప్పాల ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ బొట్ల మహేష్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ, ఎంఎస్పీ పట్టణ ఇంచార్జి గువ్వల రవి మాదిగ, ఎం.ఎస్.పి. ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సందేన రవీందర్ మాదిగ, టిజివిపి జిల్లా భాద్యులు తుంగ కౌశిక్, కార్తిక్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, కంతి రాము మాదిగ , అంతగాళ్ల మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జనగామ జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయండి

**జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ఈనెల 25న జనగామలో జరిగే ఏ ఐ టి యు సి జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయాలని జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కోరారు. జనగామ జిల్లాలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ జరిగిన ఏఐటియుసి సమావేశానికి మోటె శ్రీశైలం అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 46 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేకంగా పనిచేస్తూ నాలుగు కోడ్ లుగా విభజన చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల సాధన కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. మహాసభలలో పలు తీర్మానం చేస్తామని తెలిపారు. సభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోస్, జనగామ జిల్లా నిర్మాణ బాధ్యులు వెంకటేష్, భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్, జనగామ జిల్లా గౌరవాధ్యక్షులు సి.హెచ్. రాజారెడ్డి హాజరౌతున్నారని, భవన నిర్మాణ కార్మికులు, హమాలి రంగ కార్మికులు, ఎస్ డబ్ల్యూ సి గోదాం కార్మికులు, ఆటో కార్మికులు, బీడీ కార్మికులు, లారీ, అర్.టి.సి. ట్రాక్టరు రంగాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో చామకూర యాకూబ్, గూడెల్లి రాజు, లింగాల రాములు, మాయోజు మల్లేశం చారి, బంగారు గల్ల అనిత,కెమిడి న మల్లయ్య, బుడిగె వీరస్వామి, దయా నగేష్ గోల్కొండ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** జిల్లాలో ఉన్న ప్రతి వికలాంగునికి ప్రత్యేక రేషన్ కార్డు నిమిత్తం ప్రభుత్వం జారీ చేసిన జీ.వో. 13ను తక్షణమే అమలు చేయాలని నేడు జనగామ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి బిట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల జిల్లా కార్యాలయం నుండి ఎన్పిఆర్డి జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి బిట్ల గణేష్ పత్రిక ప్రకటన విడుదల సందర్బంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక రేషన్ కార్డులు లేక వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం జూలై నెలలో జి.ఒ. 13ను జారీ చేసినప్పటికీ జిల్లాలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రేషన్ కార్డుల కోసం అనేక మంది వికలాంగులు ధరఖాస్తు చేసుకున్నారని అన్నారు.



కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా వికలాంగులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ప్రత్యేక రేషన్ కార్డుల కోసం జనగామ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో జనగామ పట్టణ, జనగామ రూరల్ గ్రామాల వికలాంగులు పాల్గొని ధర్నాని జయప్రదం చేయాలని గణేష్ పిలుపునిచ్చారు.

## ఆదరణ చూసి ఓర్వలేకనే యాత్రను అడ్డుకున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

**బిజెపి అధ్యక్షులు డాక్టర్ దశమంత రెడ్డి**

**జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ప్రజా సంగ్రామయాత్ర లో భాగంగా స్టేషన్ ఘనపూర్ లో జరుగుతున్న పాదయాత్రని టిఆర్ఎస్ ప్రభుత్వం ఓర్వలేక అడ్డుకున్నదని జనగామ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అరోపించారు. మంగళవారం జనగామలో ఆయన మాట్లాడారు. బండి సంజయ్ యాత్రకు ప్రజల ఆదరణ పొందుతున్నదని, బండి సంజయ్ పాదయాత్రని పోలీసులు, టిఆర్ఎస్ ఇరువురు కలిసి అడ్డుకొని బండి సంజయ్ ని అన్యాయంగా అరెస్టు చేయడం అమానుష మని అన్నారు. జిల్లా నలువైపులా త్రిప్పి చివరికి కరీంనగర్ లోని తన గృహమునకు తీసుకువెళ్లి గృహనిర్బంధం చేశారని, పాదయాత్ర చివరి దశలో ఉన్నప్పటికీ పూర్తి కాకుండా ప్రజల్లో అభద్రతాభావం కలిగించడానికి నీచమైన చర్య టిఆర్ఎస్ ప్రభుత్వం చేసినందుకు ప్రజలందరు ఒక్కసారిగా అవాక్కయ్యారని అన్నారు. శాంతియుతంగా చేస్తున్న ఈ పాదయాత్రకి విశేష ప్రజాదరణ రావడం భరించలేని కేసీఆర్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని అరోపించారు. లిక్కర్ మాఫియా తో సంబంధాలు పెట్టుకుని బయటపడ్డ కల్వకుంట్ల కవిత విషయాన్ని బయట అన్ని వర్గాలు చర్చిస్తున్న సమయంలో ఈ



విషయాన్ని దారి మళ్లించడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం అతి తెలివిగా ప్రవర్తిస్తుందని అన్నారు. ఈ సంగ్రామ యాత్రను తాత్కాలికంగా అడ్డుకున్నప్పటికీ బిజెపి పార్టీ తప్పనిసరిగా యాత్రను పూర్తి చేస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, భయపడే టిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడం సిగ్గుచేటని దశమంత రెడ్డి అన్నారు.

# నూతనంగా 1551 ఆసరా పింఛన్లు మంజూరు

**ఎంపీపీ జవ్వాజి రేవతి**

**కథలపూర్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** మండలానికి నూతనంగా 1551 ఆసరా పింఛన్లు మంజూరుయ్యాయని ఎంపీపీ జవ్వాజి రేవతి తెలిపారు. నూతన పింఛన్లు లలో 57 సంవత్సారాలు పై బడి వృద్ధాప్య పించన్ 1098, వితంతువులు 304, వికలాంగులు 85 , చేనేత 11, గీత కార్మికులు 27,బీడీ కార్మికులు 09 , ఒంటరి మహిళలు 9, బోదకాలు 08, మొత్తం 1551 మంజూరైనట్లు పేర్కొన్నారు. సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబు గార్ల సహకారంతో పింఛన్లు మంజూరు య్యాయని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల ఎంపీపీ జవ్వాజి రేవతి.





కరీంనగర్ పట్టణంలో జిల్లా విఆర్ఏ సంఘం ఆధ్వర్యంలో పే స్కేల్ పెంపు, వారసులకు ఉద్యోగాల జిఓ జారీ చేయాలని కోరుతూ విఆర్ఏ లు కుటుంబ సభ్యులతో కలిసి బోనాలు, బతుకమ్మలతో డప్పు చప్పుడుతో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.




ఆజాద్ కా అమృత మహొూత్సవం సందర్భంగా 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ హైదరాబాదులో అర్పిత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ చే ప్రముఝా రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు స్థంభంకాడి ప్రకాష్ కు సాహిత్య సేవారంగంలో చేసిన కృషికిగాను రాష్ట్ర ఉత్తమ పౌరుడు ఆవార్డు ను ఇచ్చి, దైవజ్ఞ శర్మ, జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి సన్మానం చేశారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

**గొల్లపల్లి ఆగస్ట్ 23( ప్రజామంటలు):** మద్యానికి బానిసైన యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లోని నల్లగుట్ట ప్రాంతానికి చెందిన దండ్ల శ్రావణ్ (25) మద్యానికి బానిసైన ఆర్థిక ఇబ్బందులూ తాళలేక గత రాత్రి



పది గంటల సమయం లో ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినట్టు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే బండి సంజయ్ కుమార్ అక్రమ అరెస్ట్

**కరీంనగర్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామయాత్ర చేస్తుంటే ఈరోజు ఉదయం అక్మంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని, పోలీస్ అనుమతులతో యాత్ర చేపడుతుంటే ప్రజల బిజెపి వైపు ఆదరణ పెరుగుతుందనే భయంతో రాష్ట్ర అధ్యక్షుని అరెస్ట్ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఖండించారు.



ముఖ్యమంత్రి కి దమ్ముంటే ఢిల్లీలో మద్యంపై అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తమరి కూతురైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆలోచించి ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని ప్రజా సమస్యలపై పాదయాత్ర చేయాలని డిమాండ్ చేశారు.

# రైతుల రుణ మాఫీపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** రైతులకు సంబంధించి లక్ష రూపాయల రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెరాస ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించి, ప్రస్తుతం నిర్లక్ష్యం చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్



ఆరోపించారు. మంగళ వారం ధర్మపురి క్షేత్రంలో కాంగ్రెస్ నేతలతో కలిసి తహశీల్దార్ వెంకటేశ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇటీవల ప్రకృతి కన్నెర్ర చేయగా, భారీ వర్షాలలు గోదావరి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు 50వేలు మాత్రమె రుణాలు మాఫీ చేయడం జరిగిందన్నారు. కొత్త రుణాల కోసం రైతులు బ్యాంక్ లకు వెళ్తే మిగిలిన రుణాలకు సంబంధించిన వడ్డీని చెల్లిస్తేనే కొత్తవి మంజూరు చేస్తామని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పంట కాలానికి ముందుగానే కలెక్టర్ల ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు జారీ చేసే వారని గుర్తు చేశారు. అలా ధర్మపురి లో 2 నుండి 3 వేల మంది రైతులు కొత్త పంట రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ భద్రాచలంలో వచ్చిన వరదల గురించి, అక్కడ జరిగిన నష్టం గురించి మాట్లాడుతున్నడే తప్ప ధర్మపురి ప్రాంతంలో జరిగిన నష్టం గురించి మాట్లాడటం లేదన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ విషయంలో చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మంత్రి ఈశ్వర్ ఈ సమస్య ను పరిష్కరించకపోతే మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించడం తప్పదని హెచ్చరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దినేశ్, నాయకులు కస్తూరి శ్రీనివాస్, ప్రసాద్, సత్యనారాయణ, రాజేశ్, లక్ష్మణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల లోని వాల్మీకి ఆవాస విద్యార్థులకు తెరాస రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకల సందర్భంగా ఒక్కరోజు ఖర్చు 3000 రూపాయలు అందజేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం

# బి.ఎస్. రాములు 74వ జన్మదిన వేడుక

**జీవన గమనంలో ఓ మజిలీ పుస్తకావిష్కరణ**

**హైదరాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** తత్వవేత్త రచయిత, అందరి ఆదర్శం ఉద్యమ నేత తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు 74వ



పుట్టిన దినం సందర్భంగా బిఎస్ జీవితచరిత్ర "జీవన గమనంలో ఓ మజిలీ" అనే పుస్తకాన్ని ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ యం భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కరణలో డా. వింజమూరి సూర్య ప్రకాష్ (అందరి ఇల్లు) బి.ఎస్. రాములు, శ్యామల, సినీ నిర్మాత దర్శకులు అంకుశం చిన్నా పాల్గొన్నారు. అన్న జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నాను 60 ఏళ్లుగా నిరంతరం ప్రతిక్షణం బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం తన కలాన్ని జీవితాన్నిమా అందరి కోసం రేపటి భావితరాల భవిష్యత్తు కోసం పుస్తకాలను రచించి మా అందరికీ జ్ఞానానందించిన మా పెద్దలు బేతి శ్రీరాములన్నకు ధన్యవాదాలు. మేము ఆయన ఆశీర్వాదం కోరుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆశీర్వాదం మేము తీసుకుంటూ నిరంతరం ఆయన సేవలు అయిన పుస్తకం ద్వారా చేసినటువంటి రచనలు సూర్యచంద్రులు ఉన్నంత వరకు ముందు ముందు ఫెడరల్ స్ఫూర్తిగా దేశము రాష్ట్రంలో ఏ విధంగా పరిపాలన చేయాలో పుస్తకం ద్వారా అందించి నిజంగా మా అందరికీ కూడా ఒక పెద్ద ఆదర్శంగా ఉండిపోతుందని ఆమె అన్నారు.

# ధవళ వస్త్రాల రాయంచ .. చిరుదరహాసి

- ప్రజాబంధు సామాజికవేత్త
- రాయంచ ప్రభాకర్

**(స్థంభంకాడి ప్రకాష్)**

ఆయన మరణ వార్త, వారితో పరిచయమున్న వారందరికి పిడుగు వార్త. ధరహాస మోములు ... ధవళ వస్త్రాలలో .. పరిచయం లేకున్నా.... ... ప్రతి వారిని ఆప్యాయంగా పలకరించేవారు. నిష్కపటి, నిరాండంబరుడు, అజాత శత్రువు, సౌమ్యుడు. ఇలాంటి ఉపమానాలన్నింటికి మించిన అనల్పుడు రాయంచ ప్రభాకర్. మంచివాడు అంటే సరిపోతుంది కదా .... అలా కుదరదు... ఏం చేశాడంటే ఒకటి, రెండు మాటలు చెప్పవలసి వస్తుంది. లయన్స్ క్లబ్ ను స్థాపించి, దాని కార్యదర్శిగా ఉన్నప్పుడు ధర్మపురిలో 1981 సం. ఉచిత ఐ క్యాంపు నిర్వహించి, రోగులకు మందులు ఇప్పించారు. డాక్టర్లతో ఆపరేషన్ లు చేయించారు. గీతా విద్యాలయములు కార్యవర్గ సభ్యులుగా ఉంటూ ప్రబంధకారిణి, ఆచార్యులు, విద్యార్థులతో సమావేశములు నిర్వహించి, సమస్యలుంటే పరిష్కరించేవారు. భారతీ ఐస్క్రీం ఫ్యాక్టరీ స్థాపించి నష్టాలు చవి చూసినా .....ఒక అడుగులోతు జారినా..... మూడు అడుగులు ముందుకు వేసే ఆలోచన విధానం తనది. అప్పుడే పుట్టింది" పికప్ పాయింట్. జగిత్యాలలో అంత వరకు లేని ఒకరి విధానం... వ్యాపారంలో అదో ప్రయోగం. ఇతరులకు మార్గదర్శి అయ్యాడు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కూడా ప్రోత్సహించేవారు. ముఖ్యంగా వీక్లీ బజార్ పాఠశాలకు ఆరోగ్యం సహకరించక పోయినా వెళ్ళి, తన వంతు సహాయం అందించేవారు. రచయితలు, కవులను, కళలను పోత్సహించేవారు. వారి పుస్తక ముద్రణకు తగు సహాయం రచయితలకు అందించే వారు. ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్ ను మొదటి నుండి ప్రోత్సహించి, ఆయన మొదటి పుస్తక ప్రచురణకు సహకారం అందించారు. జగిత్యాలలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గా ఉన్నప్పుడు సెట్ బ్యాక్ లేకుండా కట్టు కోవటానికి తన మిత్రుడికి కూడ ఇంటి ఫర్మిషన్ ఇవ్వలేదు. ప్రభాకర్ జీవిత చరిత్ర లోని ముఖ్యమైన సంఘటనలతో పుస్తకం తీసుకురావాలని



ప్రజా మంటలు దినపత్రిక ఎడిటర్ ప్రభాకర్ రావు , నన్ను జర్నలిస్ట , శ్రీ నర్సింగం గారిని 2019 సంవత్సరములో విషయ సేకరణకు పంపినారు. కాని అవి కరోనా దెబ్బతో, రాసిన ప్రతి, ముద్రణకు నోచుకోకుండా, మరుగున పడి పోయింది. నా స్మృతిపథంలో చర్చకు వచ్చినవి, వారి చెప్పినవి తొలగా గుర్తున్నవి కొన్ని

1. స్వాతంత్ర్య వీరరాటంలో ఒక దళంగా ఉండి పోరాడిన విషయం.
2. ఒక మాస పత్రికను సోదరుడు రామకృష్ణతో కలిసి కొంతకాలం జగిత్యాల నుండి నిర్వహించారు. స్వాతంత్ర్య భావ జాలంతో, విప్లవ సాహిత్యంలో ప్రజలను చైతన్యపరచిన విషయం తెలిసిందే.
3. రజాకార్ల పోరాటం - తిరుగుబాటు
4 . నిజామాబాద్ లో జాతీయ జెండా ఎగర వేయడం - 3 నెలల జైలు శిక్ష అనుభవించటం ..

ఇలా ఎన్నో.... ఎన్నెన్నో...

అపజయాలు, విజయాలు సాధించిన వ్యక్తి లేదు. అందరి గుండెల్లో ఎప్పుడు చిరంజీవిగా ఉంటారు. ఆయర జీవి ప్రభాకర్. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, కాసుగంటి లక్ష్మి నరదింహారావు, చొక్కారావు, జగపతిరావు లాంటి వారి సహచర్యంలో ఉన్నా, కుళ్లు రాజకీయాల జోలికి వెళ్లకుండా, అన్ని వర్గాల మన్ననలను పొందిన ధీశాలి. పదవుల కొఱకు ఎన్నడూ ప్రాకులాడలేదు. పెడలపాలిటి పెన్8దిగా ఉంటూ, అనాథల, ఆర్తుల పిల్లలకు విద్యను అందించడానికి ఎన్నో గుప్తదానాలు చేశారు. ప్రచారానికి దూరంగా ఉండే రాయంచ ప్రభాకర్ నిజంగా ఈ కలుషిత కాశారంలోని స్వచ్ఛమైన రాయంచ. అందుకేనేమో ఎప్పుడు తెల్లని ఖద్దరు వస్త్రాలతో, చిరుదరహాసంతో, చివరి క్షణం వరకు ధైర్యంగా అందరిని పలుకరిస్తూనే ఉన్నాడు. చివరగా ఆయన ఇంటికి వెళ్లిన ప్రతి వారికి ఏఫో ఒక కొత్త వంటకం రుచిచూపి పంపడం వారి ప్రత్యేకత. సమయాసమయసలు లేకుండా ఆథిత్యం ఇవ్వడంలో వారికి వారి సహధర్మచారిణి ఎల్లవేళలా సహకరించేది. ఒకసారి వారిని కలిసిన వారెవరు, వారిని మరిచిపోరు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**నర్మెట్ట ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వెంటనే విడుదల చేయాలని మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కేసిఆర్ కూతురు కవిత ఉన్నందున ఆమె వెంటనే ఎమ్మెల్సీకి రాజీనామా చేయాలని నర్మెట్ట ప్రధాన చౌరస్తాలో కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం ధరావత్ రాజూ నాయక్ మాట్లాడుతూ.... మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న బండి సంజయ్ ని పోలీసులు అరెస్టు చేయడం నర్మెట్ట శాఖ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేసులతో అరెస్టు లతో బీజేపీని అడ్డుకోలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు చేసిన బండి సంజయ్ ని వెంటనే విడుదల చేయాలని లేనియెడల ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కేసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కుంభకోణంలో ఆమె ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నందున ఆమె వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నిస్తున్న బిజెపి కార్యకర్తలను నాయకులను అరెస్టులు చేయడం సిగ్గు చేటని అన్నారు. ప్రజలలో బిజెపి ప్రజాదరణ పొందుతున్నందున బండి సంజయ్ పాదయాత్రను చూసి కేసిఆర్ తట్టుకోలేక బండి సంజయ్ ని అరెస్టు చేస్తున్నారని అన్నారు. అరెస్టులకు కేసులకు లాటి చార్జీలకు భయపడే కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మ్యాక అశోక్, బిజెపి మండల అధికార ప్రతినిధి మంద వాసుదేవ్ రెడ్డి, బిజెపి మండల కార్యదర్శులు ధరావత్



వినోద్, గంగం ప్రభాకర్ రెడ్డి, పబ్బోజు నవీన్, సీనియర్ నాయకులు శాతేల్లి రాజు, మధు, శంకరయ్య, బిజెపి జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి భైరగోని ఆంజనేయులు, గిరిజన జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ నరేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవైఎం ఉపాధ్యక్షులు అవినాష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శిలు బైకన్ రంజిత్, ధరావత్ రాజు, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, కిరణ్, దేవేందర్ రాజు గణేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమార్చన

**ధర్మపురి ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రం లోని, శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి దేవస్థానములో శ్రావణ మాసం సందర్భముగా మంగళవారం ముత్తయిదువలచే వైభవముగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ సతీమణి శ్రీమతి స్నేహలతచే జ్యోతి ప్రజ్వలన గావించిన కార్యక్రమంలో సుమారుగా 300 మంది స్థానిక మహిళలు, భక్తులచే సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనోవేషన్ కమిటీ బాధ్యులు ఇందారపు రామన్న, అక్కెనపెల్లి సురేందర్, వీరవేని కొమురయ్య, చుక్కరవి, ఇనుగంటి రమ, స్తంభంకాడి మహేష్, గునిశెట్టి రవీందర్, సంగం సురేష్, మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తమ్మ, యం.పి.పి. చిట్టిబాబు, వైస్ యం.పి.పి. మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అయ్యోరి రాజేశ్ కుమార్, వైస్ చైర్మన్ అక్కనపెల్లి సునీల్, దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్ ముత్యాల శర్మ, ఉప ప్రధాన అర్చకులు శ్రీ నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు, బొజ్జ రాజగోపాల్ శర్మ, వార్డ్ కౌన్సిలర్స్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన అడ్లూరి

**గొల్లపల్లి ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన భీమ వెంకటవ్వ, నక్క గ0గయ్య అనారోగ్యంతో మృతి చెందగా మరియు గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రావణ్ సూసైడ్ చేసుకొని మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశా0త్ రెడ్డి, సీనియర్లు కాంగ్రెస్ నాయకులు రెవెల్లి లింగన్న, తిరుపతి, నెరేళ్ల మహేష్, గంగాధర్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేయాలి

**బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్**

**హుస్నాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ఢీల్లీ లిక్కర్ స్కాంలో ప్రధాన పాత్ర పోషించిన ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,



బీజేపీ,బీజేవైయం కార్యకర్తలపై టీఆర్ఎస్ గుండాల దాడిని, రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అరెస్టును నిరసిస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ బీజేపీ,బీజేవైయం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ రాస్తారోకోలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు బొప్పి శెట్టి భీమేశ్వర్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి రవి,పట్టణ ప్రధాన కార్యదర్శులు తోట సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు వేల్పుల నాగార్జున్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్, బీజేవైయం పట్టణ ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు రాజు, ఉపాధ్యక్షులు కాంసాని లక్ష్మణ్, బొప్పిశెట్టి సాయికుమార్, బీజేవైఎం అధికార ప్రతినిధి ఆశాడపు శ్రీనివాస్, బీజేపీ నాయకులు అబ్బిడి లింగారెడ్డి, బొల్లి సుధాకర్, దేవేందర్, అనిల్, శేఖర్, రాములు, సాంబ రాజు, హరీష్, పాల్గొన్నారు.

# దేశ ప్రధానిగా మీరు మహిళలకు ఏంసందేశం ఇస్తున్నారు?

**జువ్వాడి కృష్ణరావు**

**ధర్మపురి ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో విలేకరుల సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ సీనియర్



నాయకులు జువ్వాడి కృష్ణరావు మాట్లాడుతూ.... గుజరాత్లో గర్భిణీపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు జైలు నుండి విడుద ల కావడంపై జువ్వాడి కృష్ణరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 5 నెలల గర్భిణీ పై గ్యాంగ్ రేప్ చేసి, ఆమె మూడేళ్ళ కూ తురిని చంపిన వారు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సంద వారిని విడుదల చేయడం జరిగింది. యావజ్జీవ శిక్ష అనుభవించాల్సిన వారిని విడుదల చేసి మహిళా సాధికారిత గురించి మాట్లాడేవారు దేశా మహిళా సోదరిణిలకు ఏం సందేశం ఇస్తున్నారు. ప్రధాని మీరు మాట్లాడేది మీరు చేసేది యా వత్ భారత దేశం గమనిస్తుంది. దేశ ప్రధాని ఇలాంటి నిర్ణయాలను స్వాగత్తిస్తుంటే సామాన్య దేశ ప్రజానీకం పరిస్థితి ఏమిటి దేశంలో మహిళాలకు భద్రత లేదా అని జువ్వాడి కృష్ణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి రవీందర్ రావు, కస్తూరి శ్రీనివాస్, వావిలాల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగాల హరీష్ గౌడ్, కొమరయ్య, రంజిత్, రాజు, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో పేర్వారం జగన్నాధం జయంతి

**జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** కవిత్వంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకున్న కవి ఆచార్య పేర్వారం జగన్నాధం అని పలువురు కవులు పేర్కొన్నారు. జనగామ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో



పేర్వారం జగన్నాధం జయంతి తెలంగాణ రచయితల సంఘం, (తెరసం), జనగామ రచయితల సంఘం (జరసం), పుల్లయ్య కళానిలయం అధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళానిలయం వ్యవస్థాపకులు మసురం రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అధిక్షేప కవిత్వం రాయడంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న కవి పేర్వారం అని అన్నారు. వ్యంగ్యం, వెక్కిరింత, సున్నితమైన హాస్యము, కించిద్విమర్శ తో కొనసాగే అధిక్షేప కవిత్వం రాయడంలో ప్రతిభావంతులని అన్నారు. పేర్వారం కవిత్వం కొత్త తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరసం అధ్యక్షుడు పానుగంటి రామమూర్తి, జరసం అద్యక్ష,కార్యదర్శులు అయిలా సోమనర్సింహచారి, ఆకుల వేణుగోపాల్ రావు, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, తెలంగాణ సాహితి కన్వీనర్ సాంబరాజు యాదగిరి, పొత్కనూరి ఉపేందర్, జి. వై. గిరి పౌండేషన్ చైర్మన్ జి. కృష్ణ, అంకాల సోమయ్య, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, సత్తిరెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా బిసి ఐక్య వేదిక కన్వీనర్గా ఆసర్ల సుభాష్ని నియమించిన జనగామజిల్లా జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు

# అలాంటి బాయ్‌ఫ్రెండ్ కావాలంటున్న నటి సురేఖ వాణి

టాలీవుడ్‌లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనకంటూ ప్రత్యేక స్థానం



సంపాదించుకున్న నటి సురేఖ వాణి. ఈ మధ్యకాలంలో సినిమాలకు కాస్త దూరంగా ఉన్న సురేఖవాణి సోషల్ మీడియాలో మాత్రం తెగ యాక్టివ్‌గా ఉంటోంది. ఇక కూతురు సుప్రీతాతో కలిసి నెట్టింట ఆమె చేసే రచ్చ అంతా ఇంతా కాదు. మోడ్రన్ డ్రస్సుల్లో కూతురితో పోటీపడుతూ సోషల్ మీడియాను షేక్ చేస్తుంటారు ఆమె. ఈ క్రమంలో సురేఖ తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఇదిలా ఉంటే భర్త చనిపోవడంతో కూతురితో కలిసి ఒంటరిగా జీవిస్తోన్న సురేఖ రెండో వివాహంపై తరచూ ఆమెకు ప్రశ్న ఎదురవుతూ ఉంటుంది. అయితే తనకు మళ్లీ పెళ్లి చేసుకునే ఆలోచన లేదని ఎప్పుడూ చెప్పే సురేఖ ఈసారి మాత్రం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల ఓ యూట్యూబ్ చానల్‌తో ముచ్చటించిన ఆమె రెండో పెళ్లిపై స్పందించింది. 'నాకు రెండో పెళ్లిపై పెద్దగా ఆసక్తిలేదు. కానీ నా కూతురు సుప్రీతా నన్ను మళ్లీ చేసుకోమంటుంది. ఇప్పుడైతే చేసుకునే ఆలోచన లేదు కానీ, భవిష్యత్తులో చేసుకుంటానేమో చూడాలి' అని చెప్పింది. అలాగే మీకు నచ్చిన వ్యక్తి దొరికాడా? అని అడగ్గా.. ప్రస్తుతానికి ఎవరు లేరని సమాధానం ఇచ్చింది. కానీ తనకు బాయ్‌ఫ్రెండ్ కావాలనిపిస్తోందంటూ షాకింగ్ కామెంట్స్ చేసింది. అయితే అతను తనని బాగా అర్థం చేసుకునేవాడు కవాలని చెప్పింది. 'మంచి హైట్, పర్సనాలిటి ఉన్న వ్యక్తి నాకు బాయ్‌ఫ్రెండ్‌గా కావాలి. లైట్‌గా గడ్డం ఉండాలి. అతనికి బాగా డబ్బులు ఉండాలి. ముఖ్యంగా నన్ను బాగా అర్థం చేసుకోవాలి. అలాంటి వాడు దొరికి నాకు నచ్చితే అతడినే పెళ్లి చేసుకుంటా' అని తెలిపింది. ఇకపోతే సురేఖకు రెండో వివాహం చేయాలనుకుంటున్నానని ఆమె కూతురు సుప్రీతా ఇప్పటికే పలు ఇంటర్వ్యూలో చెప్పిన విషయం తెలిసిందే.

# లైగర్ మూవీ ఫ్లాప్ అయితే?

## విలేకరి ప్రశ్నకు విజయ్ షాకింగ్ రియాక్షన్

సౌత్, నార్త్ ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా లైగర్. మూవీ రిలీజ్ అయ్యేందుకు ఇంకా రెండు రోజుల మాత్రమే ఉంది. ఇక ఈ మూవీని ప్రమోషన్లో భాగంగా లైగర్ టీం కొద్ది రోజులుగా దేశమంత చూట్టుముడుతున్న సంగతి తెలిసిందే. నార్త్ నుంచి సౌత్ వరకు దాదాపు అన్ని పెద్ద నగరాల్లో



పర్యటిస్తూ మూవీని ప్రమోట్ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా లైగర్ టీం ముంబై మీడియాతో ముచ్చటించింది. ఈ సందర్భంగా ఓ విలేకరి నుంచి విజయ్‌కి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ఒకవేళ లైగర్ ఫ్లాప్ అయితే? అని ఆయన అడిగారు. దీంతో విజయ్ అతడి ప్రశ్నకు షాకింగ్ రియాక్షన్ ఇచ్చాడు. 'ఇలాంటి చిన్న విషయాలకు కోపంతో ఊగిపోనవసరం లేదు. ఇదే ప్రశ్న నన్ను కొన్నేళ్ల కిందట అడిగి ఉంటే కోపంతో ఊగిపోయేవాడిని. ఇలా అడిగినందుకు మీపై విరుచుకుపడేవాడినేమో. అప్పుడు నాకు కోపం చాలా ఎక్కువ. కానీ గత కొన్ని రోజులుగా నాకసలు కోపమే రావడం లేదు. ఎందుకంటే అభిమానులు చూపిస్తున్న ప్రేమ నన్ను పూర్తిగా మార్చేసింది. ఆ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. ఇలా చిన్న చిన్న విషయాలకే కోపం తెచ్చుకుని వారిని నేను అగౌరవ పరచలేను' అని వ్యాఖ్యానించాడు. అనంతరం 'లైగర్ ప్రమోషన్స్ చేస్తూ దేశమంత పర్యటిస్తున్నాం. ఎక్కడికి వెళ్లిన ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమను ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటాను. నాకు ఆడియన్సే ముఖ్యం. వారి కోసమే మేం పని చేస్తున్నాం. వారి కలిసి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకునేందుకే నగరాలన్ని చూట్టుముడుతున్నాం' అంటూ విజయ్ చెప్పుకొచ్చాడు. ఇక అతడి రియాక్షన్ చూసి అంతా షాకయ్యారు. పాన్ ఇండియా చిత్రమైన ఆ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఫ్లాప్ అంటూ ప్రస్తావిస్తే ఎవరైనా వారిపై కోపంతో ఊగిపోవాల్సిందే. కానీ విజయ్ సదరు విలేకరితో వ్యవహరించిన తీరుకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. అతడిపై మరింత అభిమానం పెరిగిపోయిందంటూ విజయ్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# విభిన్న పాత్రల్లో విక్రమ్..

## ఆసక్తిగా 'కోబ్రా' టీజర్

చియాన్ విక్రమ్ హీరోగా అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో ఎస్ఎస్ లలిత్ కుమార్ నిర్మించిన చిత్రం 'కోబ్రా'. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం ఆగస్ట్ 31న థియేటర్లోకి రాబోతోంది. ఇక ప్రమోషన్స్ పోరు పెంచిన చిత్ర బృందం తాజాగా ఈ




మూవీ తెలుగు టీజర్‌ను రిలీజ్ చేసంది. ఇందులో 'కోబ్రా.. లెక్కలతో నేరాలను చాలా తేలికగా చేస్తున్నాడు' అనే డైలాగ్ ఆసక్తిగా ఉంది. ఈ ఇందులో చియాన్ విభిన్న పాత్రల్లో కనిపించి మరోసారి ఫ్యాన్స్ ఫిదా చేయబోతున్నాడు. ఇక ఇందులో క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ పలు కీలక సన్నివేశాల్లో కనిపించాడు. ఇక టీజర్ చూస్తుంటే లెక్కల మాస్టర్‌గా కోబ్రా అన్యాయాన్ని ఎలా ఎదుర్కొన్నాడనేదే ఈ కథ అని అర్థమవుతోంది. 7 స్క్రీన్ స్టూడియో సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మృణాళిని, రవి, కేఎస్ రవికుమార్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఇక క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ముఖ్యపాత్రలో సందడి చేయనున్నారు. ఈ సినిమాకు ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు.

# దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా తెలంగాణ అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

**జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులను ,పార్టీ నాయకులను కలిసి రాజకీయ ఏకీకరణ చేస్తుంటే ముఖ్యమంత్రి ని బ్లాక్ మెయిల్ లో భాగంగా ఎమ్మెల్సీ కవిత ని లిక్కర్ మాఫియా లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కవిత ఎలాంటి విచారణ కైన సిద్ధమే అని ప్రకటించారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయి అవి రాజ్యాంగ బద్ధంగా ఉండాలి అన్నారు. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి హేయమైన చర్య వాటిని టీఆరెఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. శాంతి భద్రతల విచ్ఛిన్నం చేసే కుట్ర, ప్రయత్నం రాష్ట్రంలో జరుగుతుందన్నారు. శాంతి భద్రతలు ఎక్కడా ఉంటాయో అక్కడ అభివృద్ధి, పెట్టుబడులు వస్తాయని గుర్తు చేశారు. రాజకీయం కోసం శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే అభివృద్ధి, ఉద్యోగ కల్పన ఆటంకం కలుగుతుంది అని ప్రతిపక్షాలు గుర్తించాలని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని రాజ్యాంగ విరుద్ధంగా బీజేపీ నాయకులు దాడులు జరపడం ప్రజా స్వామ్య వ్యతిరేకంగా కొన్ని కుట్రలు పన్ని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎంపీ ఎన్నికల్లో కవిత ఓటమికి కారణం అయ్యారని ప్రజలకు తెలుసన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు ఇతర దేశాల్లో సైతం వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి భౌతిక దాడులు చేయటం, అసత్య నిరాధార ఆరోపణలు చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, బాల ముకుందం, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఏఎంసీ ఛైర్మెన్ రాధ రవీందర్ రెడ్డి,పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆర్టీఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు,కౌన్సిలర్ అనిల్, ఎఫ్ఎస్ చే ర్మెన్



గుమ్ముల అంజయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు మల్లేశం, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, నాయకులు జుంబర్తి శంకర్, నాగయ్య, మాజీ సర్పంచ్ చిర్ర నరేష్ పాల్గొన్నారు.

# గాంధీ మెడికల్ కాలేజీ వద్ద ఎంబీబీఎస్ స్టూడెంట్స్ ధర్నా

## ఫస్ట్ ఇయర్ సప్లిమెంటరీ తిరిగి నిర్వహించాలని డిమాండ్

**సికింద్రాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్శిటీ పరిధిలోని రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలకు చెందిన ఫస్ట్ ఇయర్ ఎంబీబీఎస్ స్టూడెంట్లకు ఇటీవల నిర్వహించిన సప్లిమెంటరీ ఎగ్జామ్ ఎన్ఎమ్సీ నిబంధనల ప్రకారం లేదని నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్రంలోని పలు మెడికల్ కాలేజీలకు చెందిన ఫస్ట్ ఇయర్ ఎంబీబీఎస్ స్టూడెంట్స్ మంగళవారం సాయంత్రం గాంధీ మెడికల్ కాలేజీ వద్ద ధర్నా నిర్వహించారు. ఎగ్జామ్ పేపర్ సరైన ప్యాట్రన్ లో లేదని, అసంబందత ప్రశ్నలు ఇవ్వడంతో స్టేట్ లో మొత్తం 10 శాతం అనగా 530 స్టూడెంట్స్ ఫెయిల్ అయ్యారని వారు వాపోయారు. ఎన్ఎమ్సీ రూల్స్ ప్రకారం బ్యాక్ లాగ్ రాసుకునే అవకాశం లేకపోవడంతో తాము ఒక ఏడాది అకాడమిక్ నష్టపోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై తాము యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ను కలవడానికి యత్నిస్తే అపాయిమెంట్ ఇవ్వలేదని, హెల్త్ మినిస్టర్ ను కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నామన్నారు. సెప్టెంబర్ లో తమ కోసం తిరిగి ఎగ్జామ్ పెడతామని మంత్రి ఓరల్ గా చెప్పారని, కాని ఇంతవరకు ప్రభుత్వం



రాతపూర్వకంగా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, తమకు న్యాయం చేయాలని, రీ కరెక్షన్ లేదా రీ ఎగ్జామ్ నిర్వహించాలని వారు కోరారు.

# నేటి నుండి మధ్యప్రదేశ్‌లో తెలంగాణ బీసీ కమిషన్ పర్యటన

**హైదరాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల శాతం స్థిరీకరణ నిమిత్తం, పలు ఇతర అంశాలపై అధ్యయనం కొనసాగించడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనుంది. ఈ నెల 24వ తేదిన బుధవారం నాడు ఉదయం ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సారథ్యంలో సభ్యులు సి.హెచ్.ఉపేంద్ర, శుభప్రద్‌పటేల్ నూలి, కె. కిషోర్ గౌడ్‌లతో పాటుగా, కమిషన్ అధికారులతో కలిసి బయలుదేరుతారు. ఈ పర్యటన 24వ తేది నుండి 27వ తేది వరకు 4రోజుల పాటు కొనసాగుతుంది. 24వ తేదిన ఉదయం భోపాల్‌కు చేరుకోనున్న ఆ రాష్ట్ర ఓబీసీ సంక్షేమ కమిషన్ చైర్మన్ గౌరీ శంకర్ బిసేన్, సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. సుప్రీం కోర్టు తీర్పు దరిమిలా "త్రిపుల్‌టెస్ట్" ను సంతృప్తి పరుస్తూ అక్కడి కమిషన్ ఇటీవల ఇచ్చిన నివేదిక



ఆధారంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేయగలిగారు. దీంతో అక్కడి స్థానిక సంస్థల ఎన్నిక లను మధ్యప్రదేశ్ ప్రభుత్వం విజయవం తంగా పూర్తిచేసింది. ఈ నేపథ్యంలో అక్కడి కమిష న్ నివేదిక రూప కల్పన కు గాను, చేసి న సిఫా ర్సులను, అవ లంబించిన పద్ధతులు, మెథడాలజీ, మార్గ దర్శకాలపై సుదీ ర్ఘంగా సమావేశంలో చర్చిస్తారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ ప్రకారం జీతాలు




అమరావతి: ప్రజా రవాణా విభాగం (ఆర్టీసీ) ఉద్యోగులకు కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు అడ్డంకులు తొలగిపోయాయి. కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు ఆర్థిక శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖతో మంగళవారం జరిపిన సంప్రదింపులు ఫలించాయి. ఆర్టీసీలో మొత్తం 51,500 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో దాదాపు 2 వేల మందికి ఇటీవల పదోన్నతులు కల్పించారు. పదోన్నతులు పొందిన వారు మినహా మిగిలిన ఉద్యోగులు అందరికీ సెప్టెంబరు ఒకటిన కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. పదోన్నోతులు పొందిన వారి ఫైల్‌ను ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించారు. పదోన్నతులను ప్రభుత్వం ఆమోదించిన తర్వాత వారికి కూడా కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు ఆర్థిక శాఖ అనుమతినిస్తుందని అధికారులు తెలిపారు. వారం రోజుల్లో ప్రభుత్వ ఆమోదం లభిస్తే వీరికి కూడా సెప్టెంబరు ఒకటిన కొత్త పే స్కేల్ ప్రకారం జీతాలు చెల్లిస్తారు. లేకపోతే ఆక్టోబరు ఒకటి నుంచి కొత్త జీతాలు చెల్లిస్తారు. ఆర్టీసీ ఉద్యోగులు అందరికీ ఎరియర్స్‌తో సహా జీతాలు చెల్లిస్తారని, ఎవరికీ ఇబ్బంది ఉండదని ఆర్టీసీవర్గాలు చెబుతున్నాయి.

# హాకీ ప్రపంచకప్‌కు సన్నాహాలు

భువనేశ్వర్: హాకీ ప్రపంచకప్-2023 టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చురుగ్గా సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సురేష్‌చంద్ర మహాపాత్రొ అధ్యక్షతన అనుబంధ విభాగాల ఉన్నత అధికారులతో సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. స్థానిక లోక్‌సేవా భవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి వీకే పాండ్యన్, క్రీడా విభాగం కార్యదర్శి ఆర్.వినీల్‌కృష్ణ, వివిధ విభాగాల ప్రముఖులు, ముఖ్య కార్యదర్శులు హాజరయ్యారు. కటక్, రౌర్కెలా ప్రాంతాల నుంచి అనుబంధ వర్గాలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వరుసగా రెండోసారి హాకీ పురుషుల ప్రపంచకప్ టోర్నమెంట్ నిర్వహిస్తుండడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. గతంలో 2018లో తొలిసారి ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడంపై ఆనందం వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా హాకీ క్రీడాకారులు, క్రీడాభిమానులు, నిర్వాహక వర్గాలు టోర్నమెంట్ నిర్వహణకు ప్రసంశలు కురిపించారని గుర్తుచేశారు. ఈసారి గతంకంటే ఘనంగా ఆద్యంతం విజయవంతం చేయాలని చీఫ్ సెక్రటరీ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ దఫా ఒకేసారి రెండు వేర్వేరు చోట్ల నిర్వహించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. భువనేశ్వర్ లోని కలింగ స్టేడియం, రౌర్కెలా ప్రాంతంలో హాకీ పురుష ప్రపంచకప్-2023 టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 2017లో ప్రభుత్వం నిర్వహించిన ఏషియన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్ కావడం క్రీడాలోకంలో జయజయ ధ్వానాలు నేటికి మార్మోగడం అద్భుత విజయంగా వివరించారు. హాకీ ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం రౌర్కెలా స్టేడియం శరవేగంగా సిద్ధమవుతోందని క్రీడా విభాగం కార్యదర్శి వినీల్‌కృష్ణ తెలిపారు.



# రివ్యూనా.. ఎస్ఎల్‌పీనా.. పరిశీలిస్తున్నాం

అమరావతి: రాజధాని నగరాన్ని, రాజధాని ప్రాంతాన్ని ఆరునెలల్లో అభివృద్ధి చేయాలంటూ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ హైకోర్టు ముందు రివ్యూ పిటిషన్ లేదా సుప్రీంకోర్టు ముందు స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలుచేసే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నామని రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ మంగళవారం హైకోర్టుకు నివేదించారు. రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సలహా




ఇచ్చినట్లు వెల్లడించారు. హైకోర్టు తీర్పుపై పిటిషనర్లు కొందరు సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేశారని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ పెండింగ్‌లో ఉండగా రాజధాని వ్యవహారంపై దాఖలైన వ్యాజ్యాల్లో తాము విచారణ జరపడం సమంజసం కాదని స్పష్టం చేసింది. కింది కోర్టు తీర్పులపై ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు కోర్టు ధిక్కారమన్న ప్రశ్న తలెత్తదని చెప్పింది. ఈ మొత్తం వ్యవహారంలో తదుపరి విచారణను అక్టోబర్ 17కి వాయిదా వేసింది. ఈలోపు పిటిషనర్లు దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీంకోర్టు ఏం చేస్తుందో చూద్దామంది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తులు జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. రాజధాని నగరాన్ని, రాజధాని ప్రాంతాన్ని ఆరునెలల్లో అభివృద్ధి చేయాలంటూ ఇచ్చిన తీర్పును సీఎం, మంత్రులు, అధికారులు ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని, వారిచర్యలను కోర్టు ధిక్కారంగా పరిగణించి శిక్షించాలంటూ రాజధాని రైతులు దోనె సాంబశివరావు, తాటి శ్రీనివాసరావు దాఖలు చేసిన కోర్టుధిక్కార పిటిషన్లు మంగళవారం మరోసారి విచారణకు వచ్చాయి. వీటితోపాటు రాజధాని అంశంపై వ్యాజ్యాలు కూడా విచారణకు వచ్చాయి. వీటన్నింటిని సీజే ధర్మాసనం విచారించింది.

# కాలీఫ్లవర్, క్యారెట్లు, బీట్‌రూట్, పుట్టగొడుగులు అతిగా తింటే అంతే సంగతులు!

ఆధునిక జీవన శైలికారణంగా చాలా మంది వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ముఖ్యంగా చాలా మంది ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు సమస్యల బారిన పడుతున్నారు. అయితే ఈ సమస్యలకు ప్రధాన కారణం అనారోగ్యకరమైన ఆహారాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని రకాల కూరగాయల వల్ల కూడా ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. ఎలాంటి కూరగాయలను తీసుకోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం..

**కాలీఫ్లవర్**



కాలీఫ్లవర్ ఆరోగ్యకరమైన కూర అయినప్పటికీ ఇది అందరికీ పడదు. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. ముఖ్యంగా దీనివల్ల ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా కాలీఫ్లవర్‌ను ఎప్పుడూ పచ్చిగా తినకూడదని నిపుణులు తెలుపుతున్నారు. దీనిని పచ్చిగా తినడం వల్ల కడుపు నొప్పి రావడంతోపాటు పొట్టలో దీర్ఘకాలిక సమస్యలకు గురయ్యే అవకాశాలున్నాయి.

**పుట్టగొడుగులు**

పుట్టగొడుగులు శరీరానికి మంచి పోషకాహారం అయినప్పటికీ దీనిని అతిగా తీసుకోవద్దని నిపుణులు తెలుపుతున్నారు. వీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే.. అలెర్జీ సమస్యలు వస్తాయి. అందువల్ల వీటిని తీసుకున్నప్పుడు ఏవైనా తేడాగా అనిపిస్తే దానికి దూరంగా ఉండటం మేలు. వండుకునేటప్పుడు కూడా నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

**క్యారట్లు**

క్యారట్లలో బాడీకి అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయి. కానీ వీటిని పచ్చిగా తింటే.. అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి వీటిని తినేముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వీటిని అతిగా తీసుకుంటే.. చర్మం రంగు మారే అవకాశాలు కూడా ఉన్నాయి.

**బీట్‌రూట్**

బీట్‌రూట్స్‌ను సలాడ్‌లలో ఎక్కువగా వినియోగిస్తారు. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి మంచి ప్రయోజనాలున్నా.. అతిగా తీసుకుంటే శరీరానికి ప్రమాదకరంగా మారే అవకాశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడమే మంచిది. అందువల్ల ఎవరైనా సరే, వీటిని పరిమిత పరిమాణంలో తీసుకుంటే మంచిదని నిపుణులు తెలుపుతున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com